సంపుటి : 18
సంచిక : 91
Vol : 18
Issue : 91

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, మంగళవారం 2 జూన్ 2026
Karimnagar, Tuesday 2 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

గుర్తుకొస్తున్నాయి...

# త్యాగాల తడిలో మొలకెత్తిన తెలంగాణ




- దశాబ్దాల పోరాట ఫలితం ప్రత్యేక రాష్ట్రం
- అమరుల ఆత్మబలిదానాలు.. ఉద్యమ జ్వాలలు..
- కేసీఆర్ పోరాటం... దీక్షతో సాకారమైన స్వప్నం
- నేటితో గర్వంగా 12 ఏళ్ల ప్రస్థానం

పీపుల్స్‌డైరీ–గణపురం : అది ఒక ప్రాంతం కోసం జరిగిన పోరాటం మాత్రమే కాదు.. ఆత్మగౌరవం కోసం సాగిన మహా ఉద్యమం. అది కేవలం రాజకీయ డిమాండ్ కాదు.. కోట్లాది ప్రజల హృదయ స్పందన. కన్నీళ్లు, కష్టాలు, నిరీక్షణలు, నిరసనలు, ఆత్మబలిదానాలతో రగిలిన తెలంగాణ ఉద్యమం చివరకు ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసింది. ఎన్నో తరాల ఆకాంక్షలకు రూపం ఇస్తూ 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ పేరు వినిపించిన ప్రతిసారి అమరుల త్యాగాలు గుర్తుకొస్తాయి. ఉద్యమ సమయంలో వందలాది మంది యువత తమ ప్రాణాలను అర్పించారు. "మాకు తెలంగాణ కావాలి" అంటూ విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా మారాయి. గ్రామం నుంచి రాజధాని వరకు ఒక్కటైన తెలంగాణ ప్రజలు తమ గళాన్ని దేశానికి వినిపించారు. ప్రతి ఇంటా తెలంగాణ చర్చే వినిపించింది. ప్రతి గుండెలో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మంటలా వ్యాపించింది. 1969 ఉద్యమం (మిగతా 2లో...)

# సుప్రీం కోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీల నియామకం..

## ఛాన్స్ దక్కించుకున్నది ఎవరెవరంటే?

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : భారత అత్యున్నత న్యాయస్థానంలో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. సుప్రీంకోర్టుకు ఐదుగురు నూతన న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇటీవలే భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారు అయ్యాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా.. మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది కావడం గమనార్హం.

(మిగతా 2లో...)

# హైదరాబాద్‌లో నీటి కష్టాలు

- వర్షాలు లేకపోవడంతో తీవ్ర జల సంక్షోభం
- ఈ వేసవిలో అడుగంటిన భూగర్భ జలాలు..
- ఒక్కరోజే 15,200 ట్యాంకర్ల బుకింగ్స్
- మరికొన్ని రోజులు తప్పని ఇబ్బందులు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం మునుపెన్నడూ లేని విధంగా తీవ్ర జల సంక్షోభంలో చిక్కుకుంది. నగరవ్యాప్తంగా భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ ఆల్–టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. శనివారం ఒక్కరోజే నగరంలో ఏకంగా 15,200 ట్యాంకర్ల బుకింగ్స్ నమోదయ్యాయి. ఇది నగర చరిత్రలోనే ఒక రోజులో నమోదైన అత్యధిక డిమాండ్ కావడం గమనార్హం. 2025 వేసవిలో నమోదైన అత్యధిక రికార్డు 12 వేల బుకింగ్స్‌ను ఇది అధిగమించింది. గత నాలుగైదు రోజులుగా ప్రతిరోజూ సగటున 15 వేల బుకింగ్స్ వస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం నగరంలో ప్రతి

(మిగతా 2లో...)



# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్!

## నేడు 3 జాబ్ నోటిఫికేషన్లు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన నిరుద్యోగులకు శుభవార్త చెప్పేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) రెడీ అయింది. ఈ నేపథ్యంలోనే రేపు ఒక్కరోజే 3 రకాల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తాజాగా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియలో వేగాన్ని పెంచడంతో పాటు.. ఎలాంటి అవకతవకలు లేకుండా పరీక్షల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి 3,800 ఖాళీ పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చినట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్ వెల్లడించారు. ఇందులో అటవీ శాఖలో ఖాళీగా ఉన్న 3,093 పోస్టులను భర్తీ చేస్తామని (మిగతా 2లో...)

# కదిలిన దావూద్ నెట్‌వర్క్!?

## కొత్తగా రిక్రూట్‌మెంట్ షురూ




పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : బాలీవుడ్ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్' సినిమా అండర్ వరల్డ్ మాఫియా డీ–కంపెనీలో తీవ్ర కలకలం రేపింది. పాకిస్థాన్ నుంచి మోస్ట్ వాంటెడ్ డాన్ దావూద్ ఇబ్రహీం నడుపుతున్న ఈ గ్యాంగ్.. ఈ సినిమా భారీ విజయం సాధించిన వెంటనే ముంబైలోని తమ గ్రౌండ్ నెట్‌వర్క్‌ను ఒక్కసారిగా యాక్టివేట్ (మిగతా 7లో...)

7వ పేజీలో..

# పేదల బియ్యం... పె(గ)ద్దలకు వరం

## సన్నబియ్యంపై మాఫియా కన్ను..

- అక్రమార్కులకు వరంగా మారిన మూడునెలల కోటా
- భారీ అక్రమార్జనకు దొరికిన అవకాశం
- భూపాలపల్లి జిల్లాలో గొలుసు దందా
- కీలకపాత్ర పోషిస్తున్న కొంతమంది రేషన్ డీలర్లు
- పంపిణీ–కొనుగోలులో డబుల్ ప్లే చేస్తున్న డీలర్లు
- తనిఖీ చర్యలకు మంగళం పాడిన అధికారులు
- నిఘా కళ్లు మేల్కొనాలి... చట్టం చేతులు బలపడాలి




# దేవుడినే అడ్డుపెట్టుకుని ఆటలా?

- పేదోడి భూమి కబ్జా కోసం ఇంత సీన్ అవసరమా...?
- అక్రమ తంతు కోసం కనీసం దేవుడిని కూడా వదలని వైనం
- తన సమాజిక వర్గానికే మచ్చ తెచ్చే విధంగా శంకర్ నాయక్ వికృత చేష్టలు
- మా భూమిని కాజేయడం కోసమే ఇంతటి దుశ్చర్యలు : బాధితులు
- ముక్కున వేలువేసుకున్న స్థానిక ప్రజలు
- బోరున విలపిస్తున్న భూ బాధితులు...
- భూమి కోసం మా ప్రాణాలు సైతం తీస్తాడేమో..
- ప్రాణం పోయిన భూమిని వదులుకోమంటున్న బాధితులు
- ఈ ప్రభుత్వంలో కూడా మాకు న్యాయం జరగదా?
- మాజీ ఆర్టీఐ కమిషనర్ భూదౌర్జన్యం...
- కేసులకు వెరవక అర్ధరాత్రి పోస్టర్లతో కబ్జా యత్నం...
- మండి పడుతున్న బాధిత కుటుంబం...



2వ పేజీలో..

# దేవుడినే అడ్డుపెట్టుకుని ఆటలా...?





- పేదోడి భూమి కబ్జా కోసం ఇంత సీన్ అవసరమా...?
- అక్రమ తంతు కోసం కనీసం దేవుడిని కూడా వదలని వైనం.
- తన సమాజిక వర్గానికే మచ్చ తెచ్చే విధంగా ఉన్న శంకర్ నాయక్ వికృత చేష్టలు
- మా భూమిని కాజేయడం కోసమే ఇంతటి దుశ్చర్యలు : బాధితులు
- ముక్కున వేలువేసుకున్న స్థానిక ప్రజలు
- బోరున విలపిస్తున్న భూ బాధితులు...
- భూమి కోసం మా ప్రాణాలు సైతం తీస్తాడేమో..
- ప్రాణం పోయిన భూమిని వదులుకోమంటున్న బాధితులు
- ఈ ప్రభుత్వంలో కూడా మాకు న్యాయం జరగదా?
- మాజీ ఆర్టీఐ కమిషనర్ భూదౌర్జన్యం...
- కేసులకు వెరవక అర్ధరాత్రి పోస్టర్లతో కబ్జా యత్నం...
- మండి పడుతున్న బాధిత కుటుంబం...

**పీపుల్స్‌డైరీ - ఇల్లందు(కారేపల్లి)**

తమ భూమిని కబ్జా చేసేందుకు మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్‌నాయక్ చివరకు దేవుడిని సైతం అడ్డుపెట్టుకుని డ్రామాలు ఆడుతున్నాడని ఆయన వల్ల బాధపడుతున్న భూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అతడిపై, అతడి అనుచరులపై ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యాక కూడా అజ్ఞాతంలో ఉండి కూడా భూ కబ్జాల పరంపర కొనసాగించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మాజీ కమిషనర్ అయ్యుండి ఒక ఉన్నత పదవిని అనుభవించి కూడా ఇలాంటి అక్రమాలు చేయడం అతడి స్థాయికి తగదని స్థానికులు, భాదితులు సూచిస్తున్నారు. బాధితులు తెలుపుతున్న వివరాల ప్రక్రారం...

బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన ఒక మాజీ అధికారి, చట్టాన్ని చుట్టేస్తూ భూకబ్జాకు పాల్పడుతున్న ఉదంతం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో కలకలం రేపుతోందంటున్నారు. ఎన్ని కేసులు నమోదు చేసినా వెనకడుగు వేసేది లేదంటూ మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్ నాయక్ దౌర్జన్యానికి దిగుతున్నారు. ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న పచ్చిపాల భద్రయ్య అనే రైతుకు చెందిన పట్టా భూమిపై కన్నేసిన మాజీ కమిషనర్, ఆ భూమిని ఏ రకంగానైనా ఆక్రమించుకోవాలనే కుట్రతో రోజురోజుకూ అడ్డుఅదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారు.

కలెక్టర్ ఆదేశాలనూ పక్కనబెట్టిన రెవిన్యూ అధికారులు

బాధిత రైతు పచ్చిపాల భద్రయ్యకు, శంకర్ నాయక్‌కు మధ్య ఉన్న భూవివాదంపై గతంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కోర్టులో విచారణ జరిగింది. భూమికి సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించిన కలెక్టర్, ఆ భూమి పూర్తిగా 'పచ్చిపాల భద్రయ్య'దేనని స్పష్టం చేస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేశారు. అయితే, జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను సైతం స్థానిక రెవిన్యూ అధికారులు అమలు చేయకుండా పక్కన పెట్టడం గమనార్హం. అధికారుల ఈ ఉదాసీనతే మాజీ కమిషనర్ ఆగడాలకు మరింత ఊతమిచ్చిందని బాధితుడు ఆరోపిస్తున్నారు.

**పచ్చిపాల భద్రయ్య వ్యవసాయ భూమిలో జమయిల్ మొక్కల ధ్వంసం...**

**ఎఫ్ఐఆర్ నమోదు**

కలెక్టర్ తీర్పు ప్రకారం తన సొంత భూమిలో భద్రయ్య నాటుకున్న జమయిల్ మొక్కలను శంకర్ నాయక్, అతని అనుచరులు దౌర్జన్యంగా పీకి పడేశారు. దీనిపై బాధితుడు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు శంకర్ నాయక్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, కేసు నమోదైనప్పటికీ పోలీసులు అతనిని అరెస్ట్ చేయకపోవడంతో, ప్రస్తుతం చట్టం దృష్టిలో పరారీలో ఉన్న శంకర్ నాయక్ మరింత తెగబడ్డారు.

**అర్ధరాత్రి వేళ సేవాలాల్ పోస్టర్‌తో హైడ్రామా...**

పోలీసులు అరెస్ట్ చేయకపోవడంతో ఆదివారం అర్ధరాత్రి సమయంలో శంకర్ నాయక్ తన అనుచరులతో కలిసి పచ్చిపాల భద్రయ్య భూమిలోకి అక్రమంగా ప్రవేశించారు. అక్కడ సంత్ సేవాలాల్ మహరాజ్ పోస్టర్‌ను ఏర్పాటు చేసి, భూమిని వివాదాల్లోకి నెట్టేందుకు సరికొత్త కుట్రకు తెరలేపారు. పూజనీయుడైన సేవాలాల్ మహరాజ్ పేరును, సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని భూమిని కబ్జా చేయడమే లక్ష్యంగా ఈ డ్రామాకు తెరలేపినట్లు స్పష్టమవుతోంది.

**ఎన్ని కేసులు పెట్టినా నాకేం కాదంటున్న శంకర్‌నాయక్ - బాధితుడి ఆందోళన...**

ఈ ఘటనపై భూ యజమాని పచ్చిపాల భద్రయ్య తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మీరు ఎన్ని కేసులు పెట్టినా నాకు ఏమీ కాదు, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అనే ధీమాతో శంకర్ నాయక్ ఉన్నాడు. అందుకే అర్ధరాత్రి వేళ పోస్టర్లు పెట్టి మరీ నాకు సవాల్ విసురుతున్నాడు" అని భద్రయ్య వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి, కలెక్టర్ ఆదేశాల ప్రకారం తన భూమిని తనకు దక్కేలా చేయాలని, దౌర్జన్యానికి దిగుతున్న మాజీ ఆర్టీఐ కమిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు.

**అతడితో మాకు ప్రాణహానీ : బాధితుడు**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి రెవిన్యూ పరిధిలో భూ వివాదానికి మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్ నాయక్ దేవుడి పేరును అడ్డుపెట్టుకొని అక్రమంగా భూకబ్జాకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించడమే కాక అతడితో తమకు ప్రాణహానీ ఉందని బాధితులు భయపడుతున్నారు. తమ భూమిని కాజేయడానికి శంకర్ నాయక్ వికృత చేష్టలకు పాల్పడుతున్నారని, కనీసం ఆయన సామాజిక వర్గానికి కూడా మచ్చ తెచ్చేలా ఆయన ప్రవర్తన ఉందని బాధితులు వాపోతున్నారు. భూమి కోసం మా ప్రాణాలకే ముప్పు తెస్తారేమోనని బాధిత కుటుంబం తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తోంది. "ప్రాణం పోయినా మా భూమిని వదులుకోము" అని వారు స్పష్టం చేస్తున్నారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందా లేదా అని స్థానిక బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం చట్టంలోని లొసుగులు శంకర్‌నాయక్‌కు తెలియడమే ఇలాంటి చర్యలకు కారణమని బాధితుల ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# త్యాగాల తడిలో మొలకెత్తిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజల మనసుల్లో చిగురించిన అగ్నికణం అయితే.. మలిదశ ఉద్యమం ఆ అగ్నిని మహాజ్వాలగా మార్చింది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపనతో ఉద్యమానికి రాజకీయ రూపం వచ్చింది. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ కోసం చేపట్టిన ఉద్యమం ప్రజల్లో కొత్త ఆశలు నింపింది. ఆయన సభలు, పాదయాత్రలు, నిరసనలు తెలంగాణ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేర్చాయి. ముఖ్యంగా 2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పింది. ఆయన ఆరోగ్యం విషమించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతమయ్యాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు వీధుల్లోకి వచ్చారు. తెలంగాణ కోసం ప్రజా సముద్రం ఉప్పొంగింది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ అంశంపై ప్రకటన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మలిదశ ఉద్యమం తెలంగాణ చరిత్రలో అక్షరాల బంగారు అధ్యాయం. 'సకల జనుల సమ్మె' తో ప్రభుత్వ యంత్రాంగం స్తంభించింది. 'మిలియన్ మార్చ్'తో హైదరాబాద్ నగరం తెలంగాణ నినాదాలతో మార్మోగింది. 'సాగరహారం', 'రైలురోకో', 'వంటా-వార్పు' వంటి నిరసన కార్యక్రమాలు ఉద్యమానికి మరింత ఊపు తెచ్చాయి. కళాకారులు పాటలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగా.. రచయితలు, మేధావులు తెలంగాణ ఆవశ్యకతను దేశానికి వివరించారు. ఉద్యమ సమయంలో పోలీసు కేసులు, అరెస్టులు, లాఠీచార్జీలు ఎదురైనా ఉద్యమకారులు వెనుకడుగు వేయలేదు. ప్రతి అడ్డంకిని అధిగమిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగారు. అమరుల త్యాగాలు ఉద్యమానికి ఇంధనంగా మారాయి. "జై తెలంగాణ" నినాదం ప్రజల్లో అపార ఉత్సాహాన్ని నింపింది. చివరకు 2014లో పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు ఆమోదం పొందడంతో తెలంగాణ రాష్ట్రం కల సాకారమైంది. జూన్ 2న తెలంగాణ అధికారికంగా ఆవిర్భవించగా.. రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలు ఆనందభాష్పాలతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అమరుల కుటుంబాలు తమ త్యాగాలకు ఫలితం దక్కిందని భావోద్వేగానికి లోనయ్యాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పల్లె నుంచి పట్టణం వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా అనేక పథకాలు అమలు చేసింది. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి పథకాలు తెలంగాణ అభివృద్ధి దిశను మార్చాయని ప్రభుత్వం చెబుతోంది.

ఇప్పటికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వస్తే అమరుల త్యాగాలు ప్రతి గుండెను తడిపేస్తాయి. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కష్టాలు గుర్తుకొస్తాయి. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నిజమైన నివాళి.. వారి ఆశయాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధితో ముందుకు సాగే బంగారు తెలంగాణ నిర్మాణమేనని ఉద్యమకారులు పేర్కొంటున్నారు.





**తెలంగాణ ఉద్యమం కీలక ఘట్టాలు**

- 1969 : తొలి తెలంగాణ ఉద్యమం
- 2001 : టీఆర్ఎస్ స్థాపన
- 2009 : కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష
- 2011 : సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్
- 2014 ఫిబ్రవరి : పార్లమెంట్‌లో విభజన బిల్లు ఆమోదం
- 2014 జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**ఉద్యమ స్ఫూర్తి....**

"పాట పాడితే పల్లె కదిలింది..
నినాదం చేస్తే ఢిల్లీ దిగివచ్చింది!"
"డప్పు చప్పుళ్లలో ఉద్యమం..
గుండె చప్పుళ్లలో తెలంగాణ!"
"పాటలే ప్రజల ఆయుధాలై..
తెలంగాణ స్వప్నాన్ని సాకారం
చేశాయి!"
"పల్లె గళం పాటగా మారింది..
పాట ఉద్యమంగా మారింది..
ఉద్యమం తెలంగాణగా
అవతరించింది!"
"ప్రతి గీతం ఓ నినాదం.. ప్రతి
నినాదం ఓ పోరాటం.. ప్రతి పోరాటం
ఓ తెలంగాణ!"
"అమరుల ఆశయాలు.. ఉద్యమ
గీతాల్లో ఇప్పటికీ సజీవం!"
"తెలంగాణ కోసం కన్నీరు కార్చిన
గొంతులు.. నేడు విజయగీతాలు
ఆలపిస్తున్నాయి!"



# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్...

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. ఇక వివిధ శాఖల్లో ఒక్కో పోస్ట్ చొప్పున 25 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ఇక నుంచి రెగ్యులర్‌గా నోటిఫికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రతీ నెల సగటున 3 నోటిఫికేషన్లను జారీ చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు 3 కొత్త నోటిఫికేషన్లను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఇక నుంచి టీజీపీఎస్సీ ఏ ఉద్యోగ నియామక ప్రక్రియ ప్రారంభించినా.. దాన్ని గరిష్ఠంగా ఒక సంవత్సరం లోపే పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అదే సమయంలో ఇక నుంచి టీజీపీఎస్సీ నిర్వహించే అన్ని నియామక పరీక్షలను పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలోనే నిర్వహించనున్నట్లు తేల్చి చెప్పారు. సీబీటీ వల్ల పేపర్ లీకేజీలకు అవకాశం ఉండదని.. పరీక్ష పేపర్‌ను ముందే తయారు చేయడం అనేది కూడా ఇక నుంచి ఉండదని చెప్పారు. ఇక అభ్యర్థులు పరీక్ష రాసిన వెంటనే వారు ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు రాశారో కూడా తెలిసేలా సరికొత్త టెక్నాలజీని తీసుకురానున్నట్లు ఆయన ఒక హింట్ ఇచ్చారు.

ఇక టీజీపీఎస్సీ చేపట్టే ఉద్యోగ నియామకాల్లో మొదట నోటిఫికేషన్ విడుదల.. ఆ తర్వాత పరీక్ష నిర్వహణ.. అనంతరం.. మెరిట్ లిస్ట్ రిలీజ్.. చివరిగా సెలక్షన్ లిస్ట్ అనే దశల్లో కచ్చితంగా పారదర్శక విధానాన్ని పాటిస్తామని బుర్రా వెంకటేశం తేల్చి చెప్పారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు లేవు అనే నమ్మకాన్ని అభ్యర్థుల్లో కలిగించడానికే తాము కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# సుప్రీం కోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం.. సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన వారిలో జస్టిస్ శ్రీ చంద్రశేఖర్ ఒకరు. ఈయన ప్రస్తుతం బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్నారు. అలాగే జస్టిస్ షీల్ నాగు కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఎంపిక అవగా.. ఈయన ప్రస్తుతం పంజాబ్, హర్యనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేస్తున్న జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీం కోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి. మోహనలు కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా ఎన్నికయ్యారు. కొలీజియం సిఫార్సు చేసిన ఈ ఐదుగురి నియామకంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల బలం మరింత పెరగనుంది.

బార్ అసోసియేషన్ నుంచి నేరుగా సుప్రీం జడ్జిగా..!

ఈ తాజా నియామకాల్లో సీనియర్ న్యాయవాది వి. మోహన ఎంపిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుత జాబితాలో బార్ అసోసియేషన్ (న్యాయవాదుల విభాగం) నుంచి నేరుగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఎంపికైన ఏకైక వ్యక్తి ఈమే కావడం విశేషం. 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి ప్రతిష్టాత్మక ఐదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థిగా ఆమె న్యాయశాస్త్ర పట్టా పొందారు. ఆ తర్వాత న్యాయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ.. సుప్రీం కోర్టుకు చెందిన దిగ్గజ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 1996లో అడ్వకేట్-ఆన్-రికార్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, ఢిల్లీ హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టులో స్వతంత్రంగా వకాల్తా పుచ్చుకున్నారు.

తన సుదీర్ఘ కెరీర్‌లో దేశంలోనే అగ్రశ్రేణి న్యాయకోవిదులైన కపిల్ సిబల్, కేకే వేణుగోపాల్, పి. చిదంబరం, అరుణ్ జైట్లీ, అంద్యార్జునల వంటి ప్రముఖులతో కలిసి పలు కీలక కేసుల్లో పని చేశారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 2015 ఏప్రిల్ 23న సుప్రీంకోర్టు ఆమెకు 'సీనియర్ న్యాయవాది' హోదాను కల్పించింది. జస్టిస్ వి. మోహన నియామకంతో సుప్రీం కోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య రెండుకు చేరుకుంది. కేంద్ర నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. ఈ ఐదుగురు నూతన న్యాయమూర్తులు త్వరలోనే సుప్రీం కోర్టులో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేశంలో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడంలో, న్యాయప్రక్రియను వేగవంతం చేయడంలో ఈ నూతన నియామకాలు ఎంతగానో దోహదపడతాయని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో నీటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

90 కుటుంబాలకు ఒక వాటర్ ట్యాంకర్ అవసరమయ్యే పరిస్థితి నెలకొంది. మే నెల మొత్తంలో ఎలాంటి వేసవి జల్లులు కురవకపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా మారింది.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎచ్ఎంబ్ల్యూఎస్ఎస్‌బీ) గణాంకాల ప్రకారం.. కేవలం మే నెలలోనే నగరవాసులు 3.1 లక్షలకు పైగా వాటర్ ట్యాంకర్లను వినియోగించారు. ఈ అసాధారణ డిమాండ్‌ను తట్టుకోవడానికి జలమండలి తన మౌలిక సదుపాయాలను భారీగా విస్తరించింది. నీటి ఫిల్లింగ్ స్టేషన్లను 86 నుంచి 96కి.. ఫిల్లింగ్ పాయింట్లను 141 నుండి 167కి పెంచింది. అలాగే రోడ్లపై తిరిగే ట్యాంకర్ల సంఖ్యను కూడా 1,135 నుంచి 1,250కి పెంచింది. అయినప్పటికీ.. నైరుతి రుతుపవనాలు ఇంకా రాకపోవడం, డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుండటంతో నీటి బోర్డుపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది.

ఈ భారీ డిమాండ్ కారణంగా నగరంలోని పలు ప్రాంతాలలో ట్యాంకర్ల సరఫరా ఆలస్యమవుతోంది. విలాసవంతమైన ప్రాంతంగా పేరున్న బంజారాహిల్స్ వంటి చోట్ల ట్యాంకర్ బుక్ చేసిన తర్వాత ట్యాంకర్ రావటానికి ప్రజలు ఐదు రోజుల పాటు నిరీక్షించాల్సి వస్తోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ట్యాంకర్ బుకింగ్స్‌లో 50 శాతానికి పైగా కేవలం గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ తదితర ఐటీ కారిడార్ ప్రాంతాల నుంచే వస్తున్నాయని అధికారులు వెల్లడించారు.



పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 2 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 91


# రూపిరెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన నాయకులు

### పేదల సొంతింటి కల సాకారం

**రేగొండ జూన్ 01 పీపుల్స్ డైరీ :** రేగొండ మండల పరిధిలోని రూపిరెడ్డి పల్లి గ్రామనికి చెందిన పంపు ఆపరేటర్ నర్సయ్య సోమవారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రామ సర్పంచ్ ముడుతన పల్లి కుమారస్వామి హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పదకం ఇం దిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారు లు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతు ప్రజాపాలనలో భాగం గా



పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ప్రవేశ పెట్టి సొంత్తింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇ ల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి అధికారులకు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ంలో గ్రామ సర్పంచ్ ముడుతన పల్లి కుమారస్వామి, గ్రామ కార్యదర్శి గోల్కొండ శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగపూరి శ్రీధర్ గౌడ్, మద్ది శంకర్, ముడుతన పల్లి శ్రీనివాస్,గుర్రాల రవి,ముడుతన పల్లి శంకర్, తోట రఘు, మరియు బి ఆర్ ఎస్ నాయకులు పల్నాటి శ్రీనివాస్, రూపిరెడ్డి భగన్ రెడ్డి, బైరెడ్డి రవీందర్ రెడ్డి,ముడుతన పల్లి సంతోష్,రావుల రమేష్, బీజేపీ నాయకులు బొద్దిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, కిషన్, గ్రామ కారోబార్ గటిక బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు..

# త్రివేణి సంఘమంలో పుష్కర స్నానం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మన్

- **కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**భూపాలపల్లి జూన్ 01 పీపుల్స్ డైరీ :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా సోమవారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘంబట్ల దినేష్ సరస్వతి అంత్యపుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. సరస్వతి నది తీరంలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం మంత్రి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ ఈఓ మహేష్ మరియు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి శుభానంద అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపం లో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాలను బాసర నుండి భద్రాచలం వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ



శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని సరస్వతి అమ్మవారిని, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఎంతో పవిత్రం..

- **గోదావరి--ప్రాణహిత-- అంతర్వాహిని సరస్వతి త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఎంతో పవిత్రం..**
- **మంత్రి గడ్డం వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ..**
- **పుస్కారాల చివరి రోజు రాష్ట్ర మంత్రుల సందడి..**





**భూపాలపల్లి జూన్ 01 పీపుల్స్ డైరీ :** సోమవారం రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఎంపి గడ్డం వంశీకృష్ణ తో కలిసి గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ పవిత్ర స్థలంలో ప్రజలందరు పుష్కర స్నానాలు ఆచరించారని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవుని ఆశీర్వాదం అందరికీ లభించాలని ప్రార్థించారు. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను వచ్చే సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సంకల్పించిందని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ. 1000 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గోదావరి పరివాహక జిల్లాలలో విస్తృతంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, గోదావరి ప్రవహిస్తున్న జిల్లాల్లో కూడా పుష్కరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాలేశ్వరం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. దేవాలయం అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారని తెలిపారు. అలాగే బాసర దేవాలయ అభివృద్ధికి 170 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి సారించామని, గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మొదటి విడత నిధులు ఇప్పటికే విడుదల చేసినట్లు వెల్లడించారు.

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,

గోదావరి--ప్రాణహిత-- అంతర్వాహిని సరస్వతి త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఎంతో పవిత్రమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు దేవుని ఆశీస్సులు అందరికీ లభించాలని కోరారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సరస్వతి అమ్మమాతా, శ్రీ.కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని కోరుతూ, పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, అర్చకులు మంత్రికి, ఎంపీకి అమ్మవారి జ్ఞాపిక, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# ఆర్మూర్ లో భారీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు.. ముగ్గురు నిందితులు అరెస్ట్

- **రూ. 31,48,000 విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించిన పోలీస్ కమిషనర్.**

**ఆర్మూర్,జూన్,01( పీపుల్స్ డైరీ) :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో నెల క్రితం జరిగిన భారీ దొంగతనం కేసును ఆర్మూర్ పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. వివరాల్లోకి వెళితే కేసు నెంబర్: 288/2026, U/Sec 331 [3], 305 BNS of Armoor PS

ముగ్గురు ( 03 ) దొంగల అరెస్ట్ నిందితుల వివరాలు

A1 -- విజయ్ అగర్వాల్ S/o రాకేష్ కుమార్ అగర్వాల్, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: మార్వాడి, వృత్తి: వ్యాపారం, R/o మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్.: 8099004747 A2 -- సల్మాన్ ఖాన్ ఏ ఖలీలుల్ల S/o మహమ్మద్ సర్వర్ ఖాన్, వయస్సు: 25 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: టైల్స్ పని, R/o రోడ్ నెంబర్ .14, నందినగర్ బస్ స్టాప్, బంజారాహిల్స్, హైదరాబాద్. 8179971011. A3 -- మంజల్ సాయి కుమార్ S/o నాగేంద్ర, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, R/o H.No. 8-2-293/50/A, శ్రీ వేంకటేశ్వర నగర్, రోడ్డు నెంబర్ 14, బంజారాహిల్స్, హైదరాబాద్. 9948768244. A4 -- శ్రీహరి లిపరారీలో ఉన్న నిందితుడురి ఇరువురు ఇట్టి దొంగతనం చేసి ఆర్మూర్ పోలీసులకు చిక్కి కటకటాల్లోకి వెళ్ళారు.

### స్వాధీనం చేసుకున్న సొత్తు:

01) తొమ్మిది బంగారం ముద్దలు, 580 గ్రాములు, 02) బంగారం చైన్, 10 గ్రాములు, 03) రెండు వెండి లక్ష్మి బిళ్ళలు 300 గ్రాములు, 04) వెండి ప్లేట్ - 50 గ్రాములు, 05) 19,33,000/- రూపాయల నగదు 06) 2 సెల్ ఫోన్లు. స్వాధీన పరుచుకున్న సొత్తు విలువ




31,48,000/- రూపాయలు.

### కేసు వివరణఃఓ

తేది 24.05.2026 నాడు ఆర్మూర్ పట్టణంలో జరిగిన 41,31,500/- రూపాయల విలువైన బంగారం, వెండి మరియు నగదు చోరీ కేసులో ఒక టీంను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సోమవారం 01.06.2026 నాడు ఉదయం 9 గంటలకు, ఆర్మూర్ నగరంలోని బ్రాహ్మణపల్లి ఠ రోడ్డు వద్ద కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే అట్టి బ్రాహ్మణపల్లి ఠ రోడ్డు వద్దకు వెళ్లి తనిఖీ చేపట్టగా అక్కడ పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు ఒక బ్యాగును కలిగి ఉన్నారు. వారి తీరు అనుమానాస్పదంగా ఉ ఒడడంతో విచారణ చేయగా, అందులో ఆర్మూర్ నగరానికి చెందిన A1- విజయ్ అగర్వాల్ అనే వ్యక్తి తన బాబాయ్ ఇంట్లో దొంగతనం చేయడానికి ఒక పథకం రచించి అట్టి పథకాన్ని అమలుపరచడానికి ముగ్గురు వ్యక్తులను కొంత డబ్బులకు బేరం కుదుర్చుకుని , ఆర్మూర్ నగరంలోని మహాలక్ష్మి కాలనీలో గల తన బాబాయ్ కుటుంబ సభ్యులు అందరూ వేములవాడ దేవస్థానానికి వెళ్లిన రోజు వారి ఇంట్లో A2 సల్మాన్ ద్వారా పైన తెలిపిన విలువైన బంగారం వెండి మరియు నగదును దొంగతనం చేయించి , ఈరోజు అట్టి దొంగిలించిన సొత్తును తీసుకోవడానికి ఆర్మూర్ లోని బ్రాహ్మణపల్లి ఠ రోడ్డు వద్దకు రాగా వారిని అదుపులోకి తీసుకున్నాము. ఇట్టి దొంగతనం చేసిన నగదులో నుండి A2 సల్మాన్ తన అవసరాలకు 1,00,000/- రూపాయలను వాడుకోగా ,A3-మంజల్ సాయి కుమార్ 83,500/- రూపాయ లను తన అవసరాలకు వాడుకోగా, పరారీలో ఉన్న A4 -- శ్రీహరి వద్ద 8,00,000/- వద్ద ఉన్నాయి. నిందితుడుA1- విజయ్ అగర్వాల్ నుండి పోలీసులు పైన తెలిపిన సొత్తును స్వాధీన పరుచుకొననైనది. అయితే A1- విజయ్ అగర్వాల్ గతంలో కింద పేర్కొన్న పలు కేసులలో నిందితుడిగా ఉండటంతో అతనిపై ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తెరవనైనది. 1. Cr.No. 385/2013 U/Sec 147 148, 307 r/w 149 IPC 2.Cr.No. 236/2014, U/Sec 323, 506, 509 IPC 3.Cr.No. 245/2015, U/Sec 384 IPC 4.Cr.No. 277/2017, U/Sec 110 [E] CrPC 5.Cr.No. 247/2019, U/Sec 110 [E] CrPC 6.Cr.No. 02/2020, U/Sec 110 [E] CrPC 7.Cr.No. 269/2020, U/Sec 110 [E] CrPC ఇట్టి కేసును చేదించడంలో జె. వెంకటేశ్వర్ రెడ్డి, ACP,ఆర్మూర్, పి. సత్యనారయణ, ఇన్స్పెక్టర్, SHO, ఆర్మూర్ టౌన్, పి. డి. సాయినాథ్, ఇన్స్పెక్టర్, CCS మరియు అతని టీం, అమరేంధంY/HC-15, కిరణ్ కుమార్/PC-1351, సతీష్PC-617, అశోక్PC-1937, అన్వేష్PC- 390, లను గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్. అభినందించి , ప్రశంసించడం జరిగింది.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

### నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని సూచన




**హసన్‌పర్తి, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రౌడీ షీటర్లలో ప్రవర్తనా మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. మహేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొన్నా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవిస్తే సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందవచ్చని సూచించారు .రౌడీ షీటర్లు వరుసగా 10 సంవత్సరాల పాటు ఎలాంటి నేరాల్లో పాల్గొనకు ండా మంచి ప్రవర్తన కనబరిస్తే వారి రౌడీ షీట్లను రద్దు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, పిల్లల విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు పోలీసు శాఖ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో 18 మంది రౌడీ షీటర్లు పాల్గొని, ఇకపై నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవిస్తామని పోలీసులకు హామీ ఇచ్చారు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహణ




**హసన్‌పర్తి, మే 31 (పీపుల్స్ డైరీ ) :** ఆదివారం డాక్టర్ సముద్రాల శంకర్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత షుగర్ పరీక్షలు, ఉచిత వైద్య సలహాలు అందించారు. అదేవిధంగా శిబిరంలో పిల్లల వైద్య నిపుణుడు (పీడియాట్రిషన్) డాక్టర్ గణేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ స్నేహ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# వరి కొయ్యలకు నిప్పు.. పామాయిల్ తోట బూడిద



**కోహెడ మండలం: (పీపుల్స్ డైరీ) జూన్ 1** :సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు అదుపు తప్పి విస్తృతంగా వ్యాపించాయి. ఈ మంటలు సమీపంలోని పరివేద గ్రామం వరకు వ్యాపించి రైతులకు భారీ నష్టం కలిగించాయి. పరివేద గ్రామానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్‌కు చెందిన రెండున్నర ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా కాలిపోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ వ్యవస్థతో పాటు 30 స్ప్రింక్లర్ పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపాడు. ఈ అగ్నిప్రమాదం వల్ల సుమారు రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నాడు. అలాగే శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతుల వ్యవసాయ భూముల్లో ఉన్న పైపులు, విద్యుత్ వైర్లు కూడా మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వరి కొయ్యలకు నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. స్థానిక అధికారులు ఘటనపై విచారణ చేపట్టి నష్టాన్ని అంచనా వేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

### ప్రణవ్ యువ సేన ఆధ్వర్యంలో



**కమలాపూర్ జూన్ 1 (పీపుల్స్ డైరీ ):** కమలాపూర్ మండల కేంద్రంలోని వంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోడేటి లచ్చమ్మ కుటుంబానికి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడిత్తెల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ ప్రణవ్ యువ సేన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని ఆమె కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ మాట్ల రమేష్ మాట్లాడుతూ నిరుపేదలు కష్టకాలంలో ఉంటే ఆ కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అనేకమంది నిరుపేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న గొప్ప యువ నాయకుడు మన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓడితెలా ప్రణవ్ బాబు అని కొనియాడారు ఈ సందర్భంగా తాత సింగపురం రాజేశ్వరరావు కూడా ఇదే మాదిరిగా నిరుపేదలకు సహాయం చేస్తూ పేద ప్రజల మన్ననలు పొందారని అదే బాటలో తన మనవడు ప్రణవ్ బాబు కూడా పయనిస్తున్నాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ మట్ల రమేష్, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరశు రాములు, అకునూరి సాంబయ్య, పుల్ల శోభన్, గుంపుల అశోక్, వార్డు సభ్యులు గందసిరి అనిల్, మౌటం నాగరాజు, యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ కె. మనీష్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెరాల రోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ యువసేన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఇటువంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా

**జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు-పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట. జూన్. 01పీపుల్స్ డైరీ :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవి, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం సహాయంతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారాలు, ప్రయాణికుల సామాన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా మాదక ద్రవ్యాల రవాణా జరిగే అవకాశాల నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## వడదెబ్బతో యువ వ్యవసాయ కూలి మృతి



**హుజురాబాద్ రూరల్ జూన్ 01 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామంలో వడదెబ్బ కారణంగా ఓ యువ వ్యవసాయ కూలీ మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎనగంధుల శ్రీకాంత్ (32) ఆదివారం పొలంలో వరిగడ్డి కట్టలు కట్టే పనికి వెళ్లి రోజంతా తీవ్ర ఎండలో శ్రమించాడు. ఎండ తీవ్రత కారణంగా ఆయన వడదెబ్బకు గుర్యాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన అనంతరం శ్రీకాంత్ అస్వస్థతకు లోనయ్యాడు. రాత్రి శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆయన మృతి చెందాడు. వడదెబ్బ కారణంగానే తన భర్త మరణించాడని శ్రీకాంత్ భార్య శారద పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి దర్యాప్తు చేపట్టారు. కూలి పనికి వెళ్లిన యువకుడు వడదెబ్బతో మృతి చెందడంతో మాందాడిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్



**శంకరపట్నం జూన్ : 1పీపుల్స్ డైరీ:** మండలం లోని కచాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికలని కాచాపూర్ సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్ అన్నారు. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో సోమవారం దాసరి రజిత రవీందర్, శనిగరపు అనిత శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ మాధవి మధుకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సంపత్, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కు ఇందిరమ్మ చీరల పంపిణీ



**మెట్‌పల్లి జూన్ 01:(పీపుల్స్ డైరీ) :** మెట్‌పల్లి పట్టణంలోని 20 వ వార్డులో ఇందిరమ్మ చీర ల పంపిణీ కార్యక్రమం సో మవారం నాడు అత్యంత వై భవంగా జరిగింది. స్థానిక వార్డు కౌన్సిలర్ మాసుల ప్ర వీణ్ ముఖ్యఅతిథిగా హాజ రై కాలనీకి చెందిన మహిళ లకు తన చేతుల మీదుగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మా సుల ప్రవీణ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క ల బ్ధిదారునికి ప్రభుత్వ సంక్షే మ ఫలాలు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పే ర్కొన్నారు. వార్డు సమగ్ర అ భివృద్ధికి, ప్రజల సంక్షేమా నికి నిరంతరం కట్టుబడి ఉం టామని ఈ సందర్భంగా ఆ యన పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా అందిస్తున్న ఇందిర మ్మ చీరల పథకాన్ని మహి ళలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ పంపిణీ కార్యక్ర మంలో వార్డుకు చెందిన ముఖ్య నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు మరి యు స్థానికులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలి

- తెలంగాణ అస్థిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 1 :** తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నాం. కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లి కి ఒడ్డాణం చేస్తారని సమేత ఉంది.. కుట్ల రాయి తీయలేని వాడు..ఎట్లా రాయి తీస్తాడా. రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దీనిని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకల పండగల జరుపుకుంటాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి విడిపోయిన రాష్ట్రంగా మాకు ప్రేమ ఉంటది. భారతీయులుగా ఇతర రాష్ట్రాలను గౌరవించాలి..అవమాన పరుచుకోవద్దు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనుకుంటే ఎవరైనా పాల్గొనచ్చు. ఆంధ్రపదేశ్ ఉప ముఖ్యమంత్రి గా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవ నిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్ధంగా లేరు. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినను అన్న వెధవ వచ్చి. ఇక్కడ తెలంగాణ పట్ల మొసలి కన్నీరు కారిస్తే ఒప్పుకోము వాస్తవంగా పవన్ కళ్యాణ్ సినిమా నటుడు తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయికారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన స్టార్ట్ చేశారు. 2014 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పోచేస్తున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఇక్కడికి వచ్చారు.. తొడకలు తీస్తాం అని చెప్పం. తెలంగాణ కళ్ళ దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోయాయనీ చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ రక్తం ఉన్న ఏ బిడ్డ ఆయన సభకు పోరు. బీజేపీ రెన్యుమనేషన్ ఇస్తే ఇక్కడికి రాలేదని కొండగట్టు అంజన్న మీద ప్రమాణం చేసి చెప్పు పవన్ కళ్యాణ్. మాకు అస్సాం కంటే ఆంధ్రప్రదేశ్ దగ్గర.. ఆంధ్రప్రదేశ్ తో సంత్సంబంధాలు ఉండాలని కోరుకుంటాం. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదని అన్న దానికి సమాధానం చెప్పు తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యుడిగా ,సకల జనుల సమ్మె ద్వారా తెలంగాణ కోసం పోరాటం చేసినం. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ,పోరాట యోధులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుంది.. వారిని గుర్తించి గౌరవించాలని ప్రభుత్వం కార్యక్రమం చేస్తుంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇక్కడే ఎందుకు సభ పెడుతున్నారు. నవ నిర్మాణ సభ గుజరాత్ ,కేరళ , ఉత్తర ప్రదేశ్ ,తమిళనాడు లో ఎందుకు పెట్టడం లేదు. బీజేపీ డైరెక్షన్ లో తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టి వైషమ్యాలు రెచ్చగొట్టేలా చేస్తే ఊరుకోరు. పవన్ కళ్యాణ్ పైసలు ఇస్తే ఏం నటన చేయమంటే ఆది చేస్తాడు. మీరు సినిమా నటులు ఏమైనా మాట్లాడొచ్చు.. కానీ తెలంగాణ పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..మా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గాయపరిచేలా మాట్లాడిన వ్యక్తి వహిస్తే సహించం. పవన్ కళ్యాణ్ అభిమానులు సినిమా చూడండి కానీ మన తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తే ఎవరు చూస్తూ ఊరుకోరు ఇది ప్రజాస్వామ్య దేశం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా సభలు సమావేశాలు పెట్టుకోవచ్చు. హైదరాబాదులో పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభ పేరు వెనుక ఆంతర్యం ఏమిటి.? బిజెపికి తెలంగా ణను తాకట్టు పెట్టడమే మీరు స్థాపించే నవనిర్మాణ మా? మీకు ఏపీ ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చారు. అక్కడ చూయించండి మీ నవనిర్మా ణము. కూట్లే రాయి తీయకుండా ఎట్ల రాయి ఇస్తానని బయలు తేరడం ఎందుకు? పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభలు బిజెపి పాలిత గుజరాత్ మధ్యప్రదేశ్ లో ఉత్తర ప్రదేశ్ లో ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? మీ బాస్ మోదీ ను మెప్పించడానికి తెలంగాణ లో సభ పెడుతున్నారా..? తెలంగాణలో సభ ఏర్పాటు చేయాలి. నాలుగు రెచ్చగొట్టే మాటలు మాట్లాడాలి. ఇక్కడ జనాలు తన్నుకు చావాలి . ఇదేనా మీ పవనిజం? అనువనవున తెలంగాణ వ్యతిరేకతను నింపుకున్న పవన్ కళ్యాణ్ మొదట తెలంగాణ వాదులకు క్షమాపణ చెప్పాలి. తక్షణమే తెలంగాణ ప్రజలకు మీరు క్షమాపణలు చెప్పాలి. తెలంగాణ ద్వేషి పవన్ కళ్యాణ్. ఇక్కడ విద్వేష రాజకీయాలు చేస్తామంటే ఊరుకునేది లేదు. ఇక్కడ బిజెపి పప్పులు ఉడకక... ఏజెంట్ గా పవన్ కళ్యాణ్ ఇక్కడికి పంపిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిన ఏమీ లేదు. అందుకే ఇక్కడ బిజెపి దొడ్డిదారిన పవన్ కళ్యాణ్ ను పంపిస్తోంది. హీరోగా పవన్ కళ్యాణ్ ను అభిమానిస్తాం, ఆదరిస్తాం.. కానీ రాజకీయ నాయకుడిగా తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర ఉన్న పవన్ కళ్యాణ్ ను నిలదీస్తాం. పవన్ సార్థక నామదేయుడు. ఆయన వ్యవహార శైలి గాలివాట చందం. చేగువేరా టీ షర్టుతో ప్రారంభమైన ప్రస్థానం.. ఇప్పుడు మోడీ నీకు కౌగిలించుకొని ప్రజల చేత చీకట్టుకునే పరిస్థితి తెచ్చుకున్నాడు. తెలంగాణలో నువ్వు ఉద్ధరించేది ఏంటి పవన్ కళ్యాణ్... ఏపీ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు ఆదుకో. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తుంటే గుడ్లు అప్పగించి చూసింది నువ్వు. కృష్ణపట్నం గంగవరం పోర్టులు పదానికి కట్టబెట్టిన మోడీని ప్రశ్నించని చేతగానితనం నీది దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరుగుతుంటే మారు మాట్లాడనిది నువ్వు. జనగణనలో కులగన చేపట్టకపోతే నోరు మెదపనిధి నువ్వు. సినిమాల్లో దేశభక్తి చూపించడం కాదు నిజజీవితంలో దేశభక్తి చూయించు పవన్ కళ్యాణ్. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు. చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు. కేవలం జై జైలు కొట్టించుకొని పస్తులు ఉంచడం తగదు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీలో యుద్ధ ప్రాతిపదికన స్లాటర్ హౌస్ నిర్మించాలి

- బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్.......

**హుస్నాబాద్, జూన్ 1, ( పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ పట్టణంలో గతంలో గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడు గొర్ల, మేకలు, కోళ్ల తదితర మాంసం విక్రయాలపై పశువుల డాక్టర్లు నాణ్యత నిర్ధారణ చేసిన తర్వాత, వాటిపై ముద్రలు వేసేవారు. నిబంధనల ప్రకారం మటన్,,చికెన్ అమ్మే దుకాణదారులు ముద్రలు వేసిన వాటిని మాత్రమే అమ్మవలసి ఉంటుంది. ఇట్టి పరీక్షలకు గతంలో గ్రామపంచాయతీ కి కొంత ఫీజు రూపంలో ఆదాయం వచ్చేది. ఇప్పుడు హుస్నాబాద్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. రెండుసార్లు పరిశుభ్రమైన నగరంగా అవార్డులు కూడా వచ్చాయి. కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉన్న మున్సిపల్ పాలకవర్గం మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కానీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కనీస ఆలోచన కూడా చేయడం లేదు. ప్రజల ఆరోగ్యం విషయంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. హుస్నాబాద్ లో ప్రజలు తినే మాంసం చికెన్ నాణ్యతగా ఉన్నదా? లేదా? తెలుసుకొనే పరిస్థితి లేదు. ప్రజలు దుకాణదారులు నిర్ణయించిన ధరకు రూపాయలు చెల్లిస్తున్నారు. అదే విధంగా బార్లలో, హోటల్లో ఆరోగ్యకరమైన మాంసము, చికెన్ విధిగా అందించాలి. మున్సిపాలిటీ కూడా గొర్లను,, మేకలను, కోళ్లను వధించిన రసీదు రూపంలో మున్సిపాలిటీ కి కూడా ఆదాయం సమకూరుతుంది. రాజకీయ ప్రయోజనాల కొరకు గత పార్టీలు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టడం మంచి పద్ధతి కాదు అని బిఎస్పి పార్టీ పక్షాన అడగడం జరుగుతుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రజల



ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులు కేటాయించి స్లాటర్ హౌస్ నిర్మించాలని మా బి ఎస్ పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. స్లాటర్ హౌస్ నిర్మించకపోతే పెద్ద ఎత్తున ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి వెంకటేష్, దుండ్రా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ దుల్లేనా ?



**ఆర్మూర్,బాల్కొండ,జూన్,01 :(పీపుల్స్ డైరీ):** మార్పు కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోగానే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యా వికాసం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం ఏమిటని వెంటనే బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేసారని కానీ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం పట్ల బాల్కొండ సీనియర్ సిటిజెన్ రిటైర్డ్ రీజినల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, ఎన్. సి. సి (ఆర్మీ) వింగ్ ప్రథమ అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రంలో బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని కోరారు. బాల్కొండ లో మోడల్ స్కూల్ మూడు వైపులా పై రెండు విద్యాసంస్థలకు అనువైన ప్రభుత్వ స్థలం ఉందని, ఈ భూముల్ని కొందరు ఆక్రమిస్తు వ్యసాయ భూములుగా మార్చి వేస్తున్నారని ఇట్టి భూముల్లోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని నర్సింగ్ రావు పంపిన వినతి పత్రంలో కోరారు.

### అందరూ ఏం. ఎల్. ఏ. లు యోదాను యోధులే

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన స్వర్గీయ అర్గుల రాజారాం, సుశీల రాజారాం గడ్డం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్)నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు. ప్రశాంత్ రెడ్డి (టి.అర్. ఎస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.అర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం విశేషం. ఇది ఇలా ఉండగా బాల్కొండ యం. ఎల్. ఏ గ పోటీచేసిన స్వల్ప మేజారిటీ తో ఓడిపోయినా ముత్యాల సునిల్ బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రభుత్వ తరపున అనేక ప్రజా సమస్యలు తీరుస్తూన్నారు. పైగా రాష్ట్ర కనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఈరవత్రి అనీల్ కూడా బాల్కొండ మండలం కిసాన్ నగర్ కు చెందిన వారూ కావటం విశేషం,వీరు ఇద్దరూ ప్రభుత్వంలో ఉండి కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బాల్కొండ నియోజక వర్గ కేంద్రానికి మంజూరి చేయించడంలో పూర్తిగా విఫలం అయ్యారని బాల్కొండ నియోజక వర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### దేశ స్వాతంత్రం నుండి బాల్కొండకు బస్టాండ్ లేదు

పేరుకే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం దేశ స్వాతంత్రం నుండి బాల్కొండ లో లేదు. ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వేళ్ళు చున్నారు. బాల్కొండ కు నూతన బస్టాండ్ ను 25-02-1991 పూర్వపు రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి ప్రారంభించారు. అప్పట్లో బాల్కొండ ఏం.యెల్. ఏ గా కే.అర్. సురేష్ రెడ్డి ఉన్నారు బాల్కొండ బస్టాండ్ ప్రారంభించిన వారం రోజుల్లోనే బస్సులు బస్టాండ్ లోకి రావడం ఆగిపోయాయి, ఆ వారంలోనే కొందరు దోశీగలు బస్టాండ్ లోని బెంచీలు ఎత్తుకెళ్లారు, ప్రస్తుతం ఈ బస్టాండ్ ప్రేమికులతో పాటు మందు బాబులకు అడ్డాగా మారిపోయింది.

## పెండింగ్ బిల్లులు అడుగుతే అక్రమ అరెస్టులు

**మాజీ సర్పంచ్ సుమలత అశోక్, టీ యోగేందర్ రెడ్డి,**

**సైదాపూర్ జూన్ 1 ( పీపుల్స్ డైరీ) :**మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాలతో అక్రమ అరెస్టులుకు నిర్భంధాలుకు తగిన మూల్యం చెల్లించుకుంటారు మా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల చెయ్యాలని సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడి మండల మాజీ సర్పంచులను కార్యక్రమంలో పాల్గొనకుండా ముందస్తు అరెస్ట్ చేయ్యాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాలతో పోలీస్ స్టేషన్ కి తరలించిన సైదాపూర్ ఎస్సై స్వాతి,ఇలాంటి అక్రమ అరెస్టులు కరెక్ట్ కాదు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజలు హుస్నాబాద్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారు, మాజీ సర్పంచుల పెండింగ్ వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రామచంద్రాపూర్ మాజీ సర్పంచులు రేగుల సుమలత అశోక్, దుద్దునపల్లి మాజి సర్పంచ్ తాటి పల్లి యుగంధర్ రెడ్డి, జాగిరిపల్లి మాజీ తాజా సర్పంచ్ తొంట రజినీకాంత్ పాల్గొన్నారు



# నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే - మా బాల్కొండ లో సర్వే సంగతి ఏమిటి ?



**ఆర్మూర్, బాల్కొండ, జూన్,01 :(పీపుల్స్ డైరీ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే చేయనుంది. సాంస్కృతిక వారసత్వ సంపదను వెలికితీయడానికి ఈ సర్వే ఉపయోగపడు తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ వెల్లడించారు. బాగానే ఉంది, కానీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో కూడా అనేక చరిత్రాత్మక కట్టడాలు భూ అబతర్భాగంలో ఉన్నాయి వీటిపై తెలంగాణ ప్రభుత్వం భారత పురావస్తు శాఖ(ASI) కు లేఖ వ్రాయాలని అల్లకొండ (బాల్కొండ) ఖిల్లా పరిరక్షక సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్యనా రాయణ, కార్యనిర్వాహ అధ్యక్షులు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు సోమవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారూ వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వశీ కూడా నిజామా బాదు జిల్లా పూర్వ అల్లకొండ ఖిల్లా (1059) అంతర్భాగంలో శితిలామై పోతున్న కట్టడాలపై సర్వే ఎందుకు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అల్ల కొండ (బాల్కొండ) లో కూడా ఈ పరిశోధనల ద్వారా భవిష్యత్తులో ఎకో-టూరిజం (Eco-Tourism) అభివృద్ధికి సరికొత్త అవకాశాలు లభిస్తాయని వారూ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాజీ ఆర్మీ జవాన్ ఖిల్లా చౌకిదార్ గ పనీ చేసినప్పుడు భారీ వర్షలకు పూర్వపు నాణ్యలు లభించా యని, పూర్వం ఫిరంగీలల్లో వాడిన మందు గుండు రాయు (01)బంతి తో పాటు మట్టి పాత్రలు (02) భారీ వర్షాలకు ఖిల్లాలో లభించడంతో వాటిని తెలంగాణ వారసత్వ సంపద కార్యాలయంలో తేదీ 21-11-2024 రోజున అదించడం జరిగిందని వారూ గుర్తు చేసారు. బాల్కొండ ఖిల్లా లో పరి శోధన చేస్తే కాకతీయుల గణపతి దేవుల శాతవాహనుల కాలం, సంప్రదాయాలు, భూ అంతర్భాగంలో సొరంగ మార్గాలు (ప్రాచీన రవాణా మార్గాలు) ఆది మానవుల జీవన విధానాలపై ఎంతో కీలకమైన సమాచారాన్ని లభించే అవకాశాలు ఉన్నాయని వారు వివరించారు. కావున తెలంగాణ ప్రభుత్వం (ఏఎస్ఐ) సర్వే ద్వారా మరుగున పడిపోయిన తెలుగు వారి వైభవం, ప్రాచీన చరిత్ర ప్రపంచానికి తెలిసే అవకాశం ఉంది. ఖిల్లాలో చారిత్రక ఆనవాళ్లు మరింత బయటపడే అవకాశం ఉందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి: యూనియన్ డిమాండ్

- **రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి వినతి.**

**హుజురాబాద్,రూరల్ జూన్ 1:(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ. గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామప ంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శిం చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం అందుతున్న రూ. 9,500 వేతనంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిం దన్నారు.



గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనంగా రూ. 26,000 అమలు చేయాలని, రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరీల వారీగా విధులు అప్పగించాలని కోరారు. విధి నిర్వహణలో కార్మికుడు మ-రణిస్తే రూ. 20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ సదు-పాయాలు కల్పించి ఉద్యోగ భద్రతను హామీ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ మండల అధ్యక్షుడు ఆకునూరి సుధాకర్, మండల కార్యదర్శి చొప్పదండి బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు శనిగరపు కొమురయ్య, ఇమ్మడి శ్రీకాంత్, అలాగే కార్మికులు మనక్క, మాడుగుల ఉమా, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# రెండవ పిఆర్సి ప్రకారం జీతభత్యంలు ప్రకటించాలి

- **పారిశుద్ధ కార్మికుల ధర్నా**
- **పారిశుద్ధ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే ఎక్కడ చెత్త అక్కడే వదిలేస్తాం**

**కమలాపూర్ జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని పారిశుద్ధ కార్మికులు నిర్వాదిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కమలాపూర్ మండల పారిశుద్ధ కార్మిక సంఘ ప్రెసిడెంట్ శనిగరపు పురుషోత్తం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి చూపిస్తుందని, గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్ మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశుద్ధ కార్మికులకు జీతాలు పెంచి వివిధ సౌకర్యాలు కల్పిస్తామని, మాట ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు పారిశుద్ధ కార్మికుల సమస్యను పట్టించుకోవడంలేదని, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో వివిధ శాఖలకు సంబంధించిన కార్మికులకు జీతభత్యాలు పెంచడం పారిశుద్ధ కార్మికులను కనీసం పట్టించు కోకపోవడం చాలా బాధాకరమని, 51 జీవో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, దీనివలన పారిశుద్ధ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్నిచోట్ల మల్టీ పర్పస్ విధానం వలన కొంతమంది మరణిం చిన కార్మికులు



ఉన్నారని పంపు డ్రైవర్ను ట్రాక్టర్ డ్రైవింగ్ చేయమనడం ట్రాక్టర్ డ్రైవర్ను కరెంటు పోల్లు ఎక్కించడం వలన పారిశు ద్ధ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రెండవ పిఆర్సి పద్ధతిలోనే పరిశుద్ధ కార్మికులకు జీతభత్యాలు పంపిణీ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పారిశుద్ధ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వ్యవహరిస్తే ఈ సమ్మె మరింత ఉద్రిక్తత చేసి ఎక్కడి చెత్తను అక్కడే వదిలిపెట్టి ఇంకా పెద్ద ఎత్తున సమ్మె నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో గుండె బాబుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పారిశుద్ధ కార్మికులు పాల్గొనడం.

# చిన్న కోడెపాక ఊర్లో దయ్యం పుకార్లు నమ్మకూడదు?

- **ఇది నిజం కాదంటూ పీపుల్స్ డైరీ కథనం!**
- **వదంతులు నమ్మవద్దు**

**రేగొండ జూన్ 01 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్త పల్లి మండలం చిన్న కోడెపాక పరిధి శివారులో దయ్యం ఉంది అని కొన్ని ప్రచార మధ్యమాల్లో లో దుష్ప్రచారాలు ఇవన్నీ నిజం కాదంటూ ఎవరు నమ్మవద్దు ఊరు శివారు లో దయ్యం ఉందంటూ సామాజిక మధ్యమాలలో పుకార్లు సృష్టించడం ఏమాత్రం సమంజసం కాదని పలువురు తెలుపుతున్నారు పీపుల్స్ డైరీ టీం చేసిన సర్వేలో తేలిన విషయం ఏంటంటే ఆ ఊర్లో దయ్యం లేదు ఏమి లేదు పచ్చగా పంట పొలాలతో కలకలలాడుతూ ఉంది వివరాల్లోకి వెళితే గోరికొత్త పల్లి మండలంలోని చిన్న కోడెపాక గ్రమంలో దయ్యం ఉందంటూ సామాజిక మధ్య మాలలో అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి కానీ వాస్తవం కాదు. అక్కడ వ్యవసాయ పంటలతో కలకలలాడుతుంది సర్పంచులను వివరణ కోరగా చిన్న గుట్ట తండాలో తన భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నానని వారితో ఇప్పటివరకు దయ్యం కనిపించిన దాఖలాలు లేవని అన్నారు. ఇది కేవలం కొంతమంది పిల్లలు ఫెక్ ఫోటీస్ వాట్సాప్ లో ట్రోల్ చేస్తున్నారు తప్ప ఎక్కడో జరిగిన సంఘటన తెరపైకి తీసుకురావడం పట్ల ఘాటుగా స్పందించారు ఇకనైనా ఇలాంటి దుష్ప్రచారాలు మానుకోవాలని తెలిపారు అంతేకాకుండా పక్కనే ఉన్న గ్రామాల్లో ఎలాంటి ప్రచారం లేదని ప్రజలు ఎవరు బయపడటం లేదన్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండ రైతులు ప్రజలు తిరుగుతూ సంతోషంగా ఉన్నామంటున్నారు..

# ఘనంగా ఘనపురం సాయమ్మ సహస్ర చంద్ర దర్శన మహోత్సవం

- **అమ్మే ఆదిపరాశక్తి**
- **తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం**

**ఆర్మూర్,జూన్,01 (పీపుల్స్ డైరీ) :** భూమి మీద ఎంత కీర్తి పొందిన దానికి కారణం తల్లి జన్మ ఇవ్వడమే అని, అమ్మను మించిన ఆదిపరాశక్తి ఏది లేదని తెలంగాణ రచయితలు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం అన్నారు. ఆదివారం నాడు రాత్రిపనిజామాబాద్ నగర శివారులలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ఘనపురం పరివారం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనపురం సాయమ్మ సహస్ర చంద్ర దర్శనం మహోత్సవంలో ఆయన మాట్లాడారు. కవిత్వం గొప్పగా రాయడం సహజమని కానీ దానిని నిజజీవితంలో ఆచరించడం దుర్లభమని ఘనపురం దేవేందర్ మరియు ఆయన పరివారం 82 సంవత్సరాల మాతృమూర్తికి సహస్ర చంద్ర దర్శనం, ఆయుష్కా మయాగం, తులాభారం నిర్వహించడం ఎంతో ఆదర్శమని ఆయన అభినందించారు. ఇంట్లో పెద్ద మనుషు లను మనసుంటే ఎంత గౌరవంగా చూసుకోవచ్చో ఈ కార్యక్రమం చెబుతుందని వివరించారు. కార్యక్రమం లో ఆశీర్వచనం అందించిన లింగేశ్వరం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ మాట్లాడుతూ తల్లి పాదాల కిందనే స్వర్గం ఉంటుందని, తల్లి సంతోషంలో సంతృప్తి ఉ ంటుందని ఈ కార్యక్రమం నిరూపించిందని మంగళ శాసనం పలికారు. ఆయుష్కామ యాగం నిర్వహించిన



శ్రీశ్రీశ్రీ శ్రీధర్ ఆనందభారత స్వామీజీ బృందం వేదోక్తంగా క్రతువు నిర్వహించారు. వేదాన్ని సరిగ్గా అర్థం చేసుకుని ఆచరించడం ఈరోజు మానవాళిని అనేక కష్టాల నుంచి దూరం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోతంగల్ రామకృష్ణారావు, పిసీసీ కార్యదర్శి నరాల రత్నాకర్, ప్రసిద్ధ తబలా కళాకారిని పాయల్ కోటిగిర్కర్, ఘనపురం పరివారం శ్యాంసుందర్, రాధా , ఘనపురం దేవేందర్, లావణ్య, నాగమణి, అశోక్, కేతన్, స్వరని, రామ్ స్మృతిక్, సాయి భాన్విత, నిఖిల్, అనూష, ప్రముఖ కవులు ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, విపీ చందనరావు, డాక్టర్ ఆరుట్ల శ్రీదేవి, జి నరసింహస్వామి, నరాల సుధాకర్, అడవి రాజబాబు, ఎల్లో పేజెస్ ఆనంద్ డాక్టర్ గంట్యాల ప్రసాద్, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, దారం గంగాధర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, కంకణాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఘనపురం సాయమ్మ తులాభారం, పాలల్లో చంద్ర దర్శనం, సాయి లబోలా బృందం ఆధ్వర్యంలో చందమామ గీతాల సంగీత విభావరి అద్భుతంగా సాగింది. ఈ కార్యక్రమంలో నాగనాథ్, రూపేష్, తంగళ్ళపల్లి నరేశ్, తంగళ్ళపల్లి సురేశ్, కైలాస్, మధు, బాబీ ప్రసాద్, ఎం ఏ రషీద్, ఆనంద్ మేకల్ వార్, రాంబత్రి గంగాదాస్, ప్రసాద్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ ఆధ్వర్యంలో ..**



**మెట్‌పల్లి జూన్ 01: (పీపుల్స్ డైరీ) :** పట్టణంలోని 3వ వార్డు ఇం దిరానగర్‌లో ఇందిరమ్మ చీ రల పంపిణీ కార్యక్రమం సో మవారం ఘనంగా జరిగిం ది. స్థానిక వార్డు కౌన్సిలర్ బ త్తుల నరేష్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ మాల సంఘం భవనంలో ఈ కార్యక్రమా న్ని నిర్వహించారు. వార్డుకు చెందిన పలువురు మహిళ లకు కౌన్సిలర్ చేతుల మీ దుగా చీరలను పంపిణీ చే శారు. ఈ సందర్భంగా కౌన్సి లర్ బత్తుల నరేష్ మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్క రికీ ప్రభుత్వ సంక్షేమ పథకా లు అందేలా చూస్తామని చె ప్పారు. వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉం టామని స్పష్టం చేశారు. ప్ర భుత్వాలు అందించే ఇలాం టి పథకాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆ యన కోరారు. ఈ కార్యక్ర మంలో వార్డు ముఖ్య నా యకులు, మహిళలు, కాల నీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హం ఏర్పాటుకు భూమి కే టాయించాలి

**ప్రజా వాణి లో కలెక్టర్‌కు వినతి అందజేత**



**జగిత్యాల జూన్ 01:(పీపుల్స్ డైరీ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, దళిత మహానేత బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హాన్ని ఏర్పాటు చేయుటకు తగిన స్థలాన్ని కేటాయించా లని కోరుతూ ప్రతి సోమవా రం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన జిల్లా కన్వీనర్ బంగారు దీప క్ ,ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా అడిషనల్ కలె క్టర్ వినతి పత్రంపై సానుకూ లంగా స్పందించి, సంబంధి త మున్సిపల్ కమిషనర్ స త్య ప్రణవ్ కి పరిశీలించి త గిన స్థలాన్ని కేటాయించే అంశంపై చర్యలు తీసుకో వాలని సూచించడం జరిగిం ది. బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో, సామాజిక న్యాయం కోసం చేసిన సేవ లను గుర్తిస్తూ ఆయన విగ్ర హాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పా టు చేయాలని పలువురు సామాజిక కార్యకర్తలు, ప్ర జాప్రతినిధులు కోరుతున్నా రు


# ఎస్సారెస్పీ భూ మిని కోర్టుకు అప్పగించండి



**మెట్ పల్లి జూన్ 01:** మెట్ పల్లి కోర్టు ఆవరణలో ఉన్న ఎస్సారెస్పి భూమిని, కోర్టుకి అప్పగించాలని కోరు తూ బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి సోమవారం ప్రజావాణి లో దరఖాస్తు చేసారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, కోర్టు లో అదనపు భవనాల నిర్మాణం కోసం అందుబా టులో ఉన్న 38 గుంటల ఎ స్సారెస్పీ భూమిని కోర్టు కి అప్పగించాలని కోరుతూ, ఆర్డీవో కి విన్నవించినట్టు తె లిపారు. ఆయన వెంట ప్ర ధాన కార్యదర్శి నల్ల రాజేం దర్, కోశాధికారి బిగుల్లా శం కర్, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, ఈసి మెం బర్ మాలేపు సంధ్యారాణి ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం

**ఇచ్చిన మాట నిలుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం -మండల ఫిషర్మెన్ చైర్మన్ ఎల్లవేన సదయ్య**



**వీణవంక జూన్ 01( పీపుల్స్ డైరీ) :** ఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం చేసిన ఎలవెని నిర్మల కుమార్ ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కోమల్ రెడ్డి అనంతరం శాలువాతో సత్కారం చేసిన ఎలవేణి సదయ్య అనంతరం ఆయన మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహాలు ఉండాలని దృక్పథంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి పేదల ఇంటికలను నిజం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో నిర్మల కుమార్ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ మెంబర్ ఎల్లవేన సంధ్యా రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 2 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 91


# ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో అధికారుల వేధింపులు ఆపాలి

- పాత నిబంధనలతో ఇబ్బంది పెడితే సహించేది లేదు
- పస్క నర్సయ్య మాజీ ఎంపీపీ ఆర్మూర్,కాంగ్రెస్ డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్

**ఆర్మూర్,జూన్,01 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో విద్యార్థులు, యువత నూతన కుల ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతుంటే, క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు లేనిపోని నిబంధనలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రభుత్వం దరఖాస్తు ప్రక్రియను సరళీకరించి, దరఖాస్తుదారుడి స్వయం ధ్రువీకరణ (Self-Declaration) ఉంటే సరిపోతుందని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ... కొంతమంది అధికారులు మాత్రం పాత పద్ధతుల్లో గెజిటెడ్ అధికారుల, ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలు, నోటరీలు కావాలంటూ నిరుపేద విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసిక వేదనకు గురిచేస్తున్నారు. మీసేవ సిటిజన్ చార్టర్ ప్రకారం విద్యార్థి ఆధార్ కార్డ్, స్కూల్ బోనఫైడ్/టీసీ మరియు కుటుంబ సభ్యుల పాత సర్టిఫికెట్లు ఉంటే సరిపోతుంది. గెజిటెడ్ సంతకాలు తప్పనిసరి కాదనే నిబంధన ఉన్నా, దరఖాస్తులను తిరస్కరించడం లేదా నిలిపివేయడం చట్టవిరుద్ధం.ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తున్న తరుణంలో రాబోయే విద్యా సంవత్సరం, ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు లక్షలాది మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు అత్యవసరం. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకూడదు.జిల్లా కలెక్టర్ గారు మరియు రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, దరఖాస్తు దారులను అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా నిర్ణీత గడువు లోగా డిజిటల్ సంతకంతో కూడిన సర్టిఫికెట్లు జారీ అయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే అధికారుల తీరు మారకపోతే, బాధితుల తరపున ఆగ్రహాన్ని సేవిచుడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

- సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి




**మేడ్చల్, జూన్ 1(పీపుల్స్ డైరీ):-** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 122 దరఖాస్తులను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చుకొని ప్రజావాణికి వస్తారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించడంతో పాటు, వాటి పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని సూచించారు. అలాగే తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కర ణకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# అక్రమ మొరం తవ్వకాలపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

- ఒక జేసీబీ , ఐదు ట్రాక్టర్లు స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి

**ఆర్మూర్,జూన్,01(పీపుల్స్ డైరీ) :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., ఆదేశాల మేరకు, అక్రమ మైనింగ్ మరియు సహజ వనరుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సీసీఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ శ్రీ మస్తాన్ అలీ గారి పర్యవేక్షణలో చీతా ఫోర్స్ బృందం ప్రత్యేక నిఘా మరియు తనిఖీలు నిర్వహిస్తోంది ఈ క్రమంలో నేడు కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బషీరాబాద్ గ్రామ శివారులో గల కాడి చెరువు వద్ద అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం అక్కడ అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న కార్యకలాపాలను గుర్తించింది. తనిఖీల సందర్భంగా మొరం తవ్వకాల కోసం వినియోగిస్తున్న ఒక జేసీబీ యంత్రం మరియు మొరాన్ని రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ తవ్వకాల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు.చీతా ఫోర్స్ చేపట్టిన ఈ దాడి ద్వారా అక్రమ మైనింగ్ కార్యకలా పాలకు అడ్డుకట్ట పడటంతో పాటు, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలిచింది. స్వాధీనం చేసుకున్న జేసీబీ మరియు ఐదు ట్రాక్టర్లను తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల నిమిత్తం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గారికి అప్పగించారు ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ మొరం, ఇసుక, మట్టి తవ్వకాలు మరియు రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**మేడ్చల్ జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఎంఎంసీ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఎదులాబాద్ 7వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎదులాబాద్ గ్రామానికి చెందిన మంత్రి జ్యోతి, మంత్రి రమేష్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయరు విశ్వనాథం, కీసరగుట్ట డైరెక్టర్ సామల అమరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ కొమిరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెట్టు నరసింహ, బొంత రాజు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జవాజి సత్తయ్య తదితరులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో ఆనందం నింపడంతో పాటు ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏపీవో నాగోరావుకు ఘనంగా వీడ్కోలు



**ఏటూరునాగారం జూన్ 1( పీపుల్స్ డైరీ) :** గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏటూరునాగారం అదనపు ప్రాజెక్టు అధికారి (ఏపీవో) నాగోరావు ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నాగోరావును శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పీవో మాట్లాడుతూ, నాగోరావు తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో గిరిజనుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేశారని అన్నారు. శాఖ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి సేవలందిస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, గిరిజన నాయకులు, పాల్గొన్నారు.

# నర్సింగరావుకు ఆటో కార్మికుల ఘన సన్మానం




**మేడ్చల్, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ అంబేద్కర్ ఆటో స్టాండ్ ఆటో యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో నర్సింగరావును ఘనంగా సన్మానించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటో డ్రైవర్లు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయరావు మాట్లాడుతూ, నర్సింగరావు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల ఆదరణ పొందుతున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఆదివాసు రాజేష్, నరేష్, ముదిరాజ్, కొమ్మురాజు, షఫీ భాయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని నర్సింగరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఆటో కార్మికుల ఐక్యతను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది. పాల్గొన్న వారంతా నర్సింగరావు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# భీమదేవరపల్లి గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం..

**భీమదేవరపల్లి, జూన్ 01(పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని బెల్ట్ షాపులను నిషేధిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది.సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో బెల్ట్ షాపుల వల్ల యువత చెడు మార్గం పట్టడం, గ్రామంలో గొడవలుఎ పెరగడం వంటి సమస్యలు చర్చకు వచ్చాయి. దీంతో గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే బంద్ చేయాలని సభ్యులందరూ తీర్మానించారు. నిషేధం అమలుకు కఠిన చర్యలు తీసుకుంటామని పాలకవర్గం హెచ్చరించింది.ఈ సమావేశంలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, పోలు అశోక్, సాగంటి వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యామ్, విజయ, సంధ్య పాల్గొన్నారు.

# రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టాలి

## పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్‌కు కౌన్సిలర్ల వినతి



**ఎల్లంపేట, జూన్ 1(పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామం నుంచి కానుకుంట గ్రామానికి కలిపే పంచాయతీరాజ్ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో తరచూ వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ గాయపడుతున్న సంఘటనలు పెరుగుతు న్నాయని పేర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ 16వ వార్డు కౌన్సిలర్ సద్ది సురేష్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ చిన్నోళ్ల భాస్కర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారి దుస్థితిని వివరించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు.వినతిపత్రంపై స్పందించిన ఈఈ చంద్రశేఖర్, ఆమ్ ప్రాజెక్టు ద్వారా రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పనులను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరాలి

## కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదల పక్షానే సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, జూన్ 1(పీపుల్స్ డైరీ):** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ డివిజన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి 299వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణ అవకాశాలు కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం సురక్షితమైన గృహంలో నివసించేలా చర్యలు కొనసాగుతాయని సాయిపేట శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మల్కాజ్గిరి సీపీ సుమతి



**మేడ్చల్ కీసర, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి సోమవారం కీసర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని సీసీ కెమెరాల పనితీరు, రికార్డుల నిర్వహణ, వివిధ విభాగాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్రైమ్ విభాగం, రిసెప్షన్ మరియు ఇతర విభాగాల సిబ్బందితో సమావేశమై వారి విధుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సీపీ సూచించారు. స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న పరిశుభ్రత, పచ్చదనం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాల ఇన్‌చార్జిలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సీపీ సుమతి విధుల నిర్వహణలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే సాంకేతిక యాప్‌ల వినియోగం, ఎన్ పిడీఎస్ కేసుల దర్యాప్తు, మీ సురక్ష అప్లికేషన్‌లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు సురక్షితమైన, నమ్మకమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఎస్ఐలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అల్లంల చంటి యాదవ్ నియామకం



**ఏటూరునాగారం, జూన్ 1(పీపుల్స్ డైరీ)** :యాదవుల, బీసీల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో ఏటూరునాగారం మండలం రోహీర్ గ్రామానికి చెందిన అల్లంల చంటి యాదవ్‌ను యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గోర్రె అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా అల్లంల చంటి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల అభ్యున్నతి, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే బీసీలకు రాజకీయ ప్రాధాన్యం, రిజర్వేషన్ల సాధన కోసం సంస్థ ఆధ్వర్యంలో ఉద్యమాలను బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదల బియ్యం... పె(గ)ద్దలకు వరం...!

- సన్నబియ్యంపై మాఫియా కన్ను..
- అక్రమార్కులకు వరంగా మారిన మూడునెలల కోటా
- భారీ అక్రమార్జనకు దొరికిన అవకాశం
- భూపాలపల్లి జిల్లాలో గొలుసు దందా
- కీలకపాత్ర పోషిస్తున్న కొంతమంది రేషన్ డీలర్లు
- పంపిణీ-కొనుగోలులో డబుల్ ప్లే చేస్తున్న డీలర్లు
- తనిఖీ చర్యలకు మంగళం పాడిన అధికారులు
- నిఘా కళ్లు మేల్కొనాలి... చట్టం చేతులు బలపడాలి



**చిట్యాల, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పేదల కోసం పంపిణీ చేయాల్సిన రేషన్ సన్నబియ్యం భారీగా అక్రమ దందాకు గురవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు నెలల కోటా ఏకకాలంలో భారీఎత్తున బియ్యం సరఫరా కావడం మాఫియాకు మంచి అవకాశంగా మారిందని సమాచారం. గ్రామ స్థాయి నుంచి మిల్లులు గోదాముల వరకు విస్తరించిన గొలుసు దందాలో కొంతమంది రేషన్ డీలర్లు అలాగే అనుభవం గల బియ్యం మాఫియా కీలక పాత్ర పోషిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఒకవైపు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ మరోవైపు అదే బియ్యాన్ని తిరిగి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం భారీగా పట్టుబడిన సంఘటనలు ఉన్నప్పటికీ అక్రమ రవాణా తగ్గకపోవడం అధికారుల వైఫల్యాన్ని సూచిస్తుంది. తనిఖీలు చర్యలు సడలించడంతో దందా మరింత వ్యవస్థీకృతంగా బలంగా కొనసాగుతుందని తెలుస్తుంది. భారీ సరఫరా నేపథ్యంలో పర్యవేక్షణలో చిన్న లోపం కూడా పెద్ద అక్రమాలకు దారితీస్తుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. కట్టుదిట్టమైన నిఘా కఠిన చర్యలు లేకపోతే పేదల బియ్యం మాఫియా చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పేదల కోసం అందించాల్సిన రేషన్ సన్న బియ్యం మూడు నెలల కోటా ఏప్రిల్ 1నుంచి ఒకేసారి పంపిణీ చేశారు. దీంతో అధిక మొత్తంలో అక్రమ దందాకు మరింత బలమైన ఆయుధంగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఒక్కసారిగా మార్కెట్లోకి చేరిన వేల టన్నుల పీడీఎస్ బియ్యంపై మాఫియా ముందుగానే కన్నేసి పక్కా ప్రణాళికలతో సేకరణకు దిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలలో గల రేషన్ షాపుల ద్వారా వేల కోట్ల టన్నుల బియ్యం ఒకేసారి సరఫరా కావడంతో ఈ భారీ పరిమాణాన్ని అక్రమ దందాకు మలుచుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమాచారం. పరిస్థితులను అంచనా వేసిన వర్గాలు ఈసారి పెద్ద ఎత్తున నిల్వలు సృష్టించి దశలవారీగా మళ్లింపు దందాను విస్తరించేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పలుమార్లు పట్టుబడినా మారని అదే వర్గాలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా మరింత వ్యవస్థీకృతంగా వడ్డీపై వడ్డీ లా అక్రమాలను రెట్టింపు చేసుకునే దిశగా కదులుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాల మధ్య జిల్లా వ్యాప్తంగా అక్రమ దందా మరింత కట్టుదిట్టమైన ప్రణాళికతో కొనసాగుతున్నట్లు సమాచారం.

**: బియ్యం గొలుసు దందా :**

గ్రామాల స్థాయి నుంచి మొదలైన రేషన్ సన్న బియ్యం అక్రమ దందా మిల్లులు గోదాములు బ్లాక్ మార్కెట్ వరకూ పక్కా గొలుసుగా విస్తరించినట్లు ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. లబ్ధిదారుల వద్దకు చేరిన బియ్యం కూడా ఎక్కువసేపు నిల్వ లేకుండా మధ్యవర్తుల ద్వారా పెద్ద మొత్తాల్లో సమీకరించి రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా తరలింపులు జరుగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వస్తుంది. గతంలో అక్రమాల కారణంగా సీజ్ చేసిన మిల్లులే ఇప్పుడు మళ్లీ రహస్య నిల్వ కేంద్రాలుగా మారడం ఒకచోట పట్టుపడితే వెంటనే మరో మిల్లుతో దందాలు కొనసాగించడం ఇది యాదృచ్ఛికం కాదని పూర్తిస్థాయి నెట్వర్క్ పనిచేస్తుందన్న అనుమానాలు బలపడుతున్నాయి. ముఖ్యంగా ఈ మొత్తం వ్యవహారంలో రేషన్ డీలర్ల పాత్ర అత్యంత కీలకంగా ఉన్నట్లు సమాచారం బయటపడుతుంది. పంపిణీ బాధ్యత ఉన్నవారే లబ్ధిదారుల నుంచి తిరిగి బియ్యం కొనుగోలు చేస్తున్న ఘటనలు ఒక చేత్తో బియ్యం పంపిణీ చేస్తూ మరో చేత్తో అదే బియ్యాన్ని సేకరించే ద్వంద్వ వ్యవస్థ బహిరంగంగానే నడుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పెద్ద మొత్తంలో బియ్యం సేకరణకు దళారులు మౌనంగా కదలికలు ప్రారంభించినట్లు సమాచారం రావడం పరిస్థితిని మరింత తీవ్రమైందిగా చూపిస్తుంది. నియంత్రణ యంత్రాంగం వైఫల్యం తనిఖీల సడలింపు చర్యల లోపం అన్ని కలిసి అక్రమాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితిని తీసుకొచ్చినట్లు స్పష్టమవుతుంది. కట్టుదిట్టమైన నిఘా నిరంతర తనిఖీలు లేకపోతే మూడు నెలల బియ్యం పంపిణీ పేదల అవసరాన్ని తీరుస్తుందా లేక మాఫియాకు మళ్ళీ మంచి అవకాశమవుతుందా అన్న సందేహాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ మూడు నెలల బియ్యం లబ్ధిదారుల నుండి సేకరించే పనిలో దళారుల దందా ఏప్రిల్ లో మొదలై నేటి వరకు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ బియ్యం దందాపై పోలీసులు పౌరసరఫరాల శాఖ అధికారులు దృష్టి సారించి దందాను ఆపాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కదిలిన దావూద్ నెట్‌వర్క్!?

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు నిఘా వర్గాల ద్వారా సంచలన సమాచారం బయటకు వచ్చింది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో రెండు భాగాలుగా వచ్చిన ఈ బ్లాక్‌బస్టర్ సినిమాలో 'బడే సాహెబ్' అనే పాత్రను చూపించారు. మరణ శయ్యపై ఉన్న ఈ పాత్ర దావూద్ ఇబ్రహీం పోలికలను నూటికి నూరు శాతం పోలి ఉండటమే ఈ వివాదానికి కారణమైంది. దావూద్ ఇంకా బతికే ఉన్నాడని ప్రపంచానికి నిరూపించాలనే తొందరలో డీ-కంపెనీ ఈ ముంబై ప్లాన్‌కు తెరలేపినట్లు తెలుస్తోంది.

ముంబై వీధుల నుంచి కొత్త రిక్రూట్మెంట్ ..

ఐఎస్ఐ హస్తం ఈ సినిమా తెచ్చిన సెగతో సరికొత్త ఉగ్ర కుట్రకు పాల్పడటం కోసం డీ-కంపెనీ కొత్త సభ్యుల వేటను ప్రారంభించిందని నిఘా వర్గాలు తెలిపాయి. ఈ రిక్రూట్మెంట్ బాధ్యతలను చోటా షకీల్ గ్యాంగ్‌కు అప్పగించగా.. వీరికి ఆయుధాలు సరఫరా చేయడం, శిక్షణ ఇచ్చే బాధ్యతలను పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ తీసుకుంది. ఈ ఉగ్ర కుట్రను ముంబైలో అమలు చేసే బాధ్యతను పాత షూటర్ మున్నా జింగాడాకు అప్పగించారు. అయితే రిక్రూట్ అయిన కొత్త సభ్యులకు అసలు కారణాన్ని చెప్పకుండా.. ముంబైలోని బాంద్రా గరీబ్ నగర్‌లో అక్రమ మసీదుపై జరిగిన బుల్డోజర్ చర్యను చూపించి, వారిని తప్పుదోవ పట్టించి మతం పేరుతో రెచ్చగొట్టినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి.



ఉగ్రకుట్రను భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు ఇటీవల ఢిల్లీ పోలీసులు జరిపిన ఓ రహస్య ఆపరేషన్‌లో ఈ ఉగ్ర కుట్ర పూర్తిగా భగ్నమైంది. దీంతో పాకిస్తాన్ ఐఎస్ఐ, ముంబై అండర్ వరల్డ్ మధ్య ఉన్న బలమైన లింకులు మరోసారి బహిర్గతమయ్యాయి. అండర్ వరల్డ్ సామ్రాజ్యంల, వసూళ్ల దందాలో డీ-కంపెనీ ప్రాభవం రోజురోజుకూ క్షీణిస్తోందని, తమ ఉనికిని చాటుకునేందుకే వారు ఈ ఫ్రాంటిక్ ప్రయత్నాలకు పాల్పడుతున్నారని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. తిప్పికొట్టిన భారత ఏజెన్సీలు ప్రస్తుతం అండర్ వరల్డ్‌లో పోయిన తమ ఇమేజ్‌ను తిరిగి తెచ్చుకోవడం కోసం.. ఇండియాలో ఏదైనా పెద్ద దాడికి పాల్పడటం లేదా ఒక ప్రముఖుడిని టార్గెట్ చేయాలని దావూద్ గ్యాంగ్, ఐఎస్ఐతో కలిసి ప్లాన్ చేస్తోందని సమాచారం. ఇలాంటి ఉగ్రవాద చర్యలకు పాకిస్తాన్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తూనే ఉంది. అయినప్పటికీ భారతీయ దర్యాప్తు, రక్షణ సంస్థలు అప్రమత్తంగా ఉండి, కీలకమైన నిందితులను సరైన సమయంలో అరెస్ట్ చేస్తూ పాక్ కుట్రలను వరుసగా తిప్పికొడుతున్నాయి.

# విశ్వబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, ప్రతిభా పురస్కారాల కన్వీనర్, వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ రెడ్డి కాలనీలోని వోపా కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో చర్చించి పై నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. 2026 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు దరఖాస్తుతో పాటు, మార్కుల సర్టిఫికెట్, బోనఫైడ్ లేదా కండక్ట్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు 9440313745 నెంబర్ కు వాట్సాప్ ద్వారా ఈ నెల 10 వరకు పంపాలన్నారు. గడువులోగా అందిన దరఖాస్తులలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పారితోషికం, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించనున్నట్లు వారు తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయని, ప్రతిభా పురస్కారాల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు, పురస్కారాలు ఇచ్చే తేదీ, వేదిక త్వరలో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర ముఖ్య సలహాదారులు చోల్లేటి కృష్ణమాచార్యులు గారు, వోపా ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు సంగోజు మోహన్,ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు,బాధ్యులు శ్రీరామోజు నాగసోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# షైన్ స్టూడియో బ్యానర్‌పై సినిమా చిత్రీకరణ

**రామప్పలో క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి సీతక్క తనయుడు సూర్య**

**రామలింగేశ్వర స్వామికి సినిమా యూనిట్ బృందం ప్రత్యేక పూజలు**

**పీపుల్స్‌డైరీ-వెంకటాపూర్ :** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న "ప్రొడక్షన్ నెం. 2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిధులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్ధు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జనతా పరపతి సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**వరంగల్ జూన్ 1 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలో గల రంగశాయిపేటలోని జనతా పరపతి సంఘం 22వ సర్వసభ్య సమావేశం, 43వ వార్షికోత్సవ కార్యక్రమం సంఘ అధ్యక్షుడు కేడల మల్లేశం అధ్యక్షతన ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా 2024 2026 సంవత్సరాల ఆర్థిక లావాదేవీలపై సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సంఘ శాశ్వత సభ్యులు చీకటి సమ్మయ్య, పోశాల సత్యనారాయణ, కత్తి కుమార స్వామి, శ్రీరాముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2026-2028 సంవత్సరాలకు గాను ఎన్నికలు నిర్వహించారు. గౌరవ సభ్యులు అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేడల మల్లేశం ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల రమేష్ ప్రధాన కార్యదర్శిగా పోశాల మల్లికార్జున్‌సహాయ కార్యదర్శిగా టి.వి. రఘురామ్‌కోశాధికారిగా అనుమాండ్ల రమేష్ సహాయ కోశాధికారిగా నాగవెల్లి రాంమనోహర్ ఆర్గనైజర్లు బత్తిని వీరభద్రయ్య, శెంకేషి కుమారస్వామి, విల సాగరం శ్రీధర్, తోట మహేందర్ ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు.సాధారణ వడ్డీ 50 పైసలుగా, షేర్ విలువను రూ.500గా, సాధారణ రుణ పరిమితిని రూ.2.50 లక్షలుగా, సభ్యుల దహన సంస్కార ఖర్చుల సహాయాన్ని రూ. 75 వేలుగా జనతా పరపతి సంఘం సభ్యులు నిర్ణయించారు. అలాగే 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సభ్యులను ఈ సమావేశంలో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన వారికి మరియు ఉద్యోగ పదవి విరమణ పొందిన వారికి పీహెచ్డీ పట్టా పొందిన సభ్యులను ప్రత్యేకంగా అభినందించి బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కేడల మల్లేశం ప్రధాన కార్యదర్శి పోశాల మల్లికార్జున్ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో మా కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు గౌరవ సభ్యులందరికీ కమిటీ తరపున కృతజ్ఞ తలు తెలిపారు కమిటీ సభ్యులందరూ కలిసి సంఘ అభివృద్ధికి కమిటీ కృషి చేస్తామని తెలిపారు

# యోగ వేసవి శిక్షణ శిబిరం ముగింపు



**వరంగల్ జూన్ 1 (పీపుల్స్‌డైరీ) :** విద్యార్థులు చదువుతోపాటు యోగా సాధన చేస్తే మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లయన్ చంద్రశేఖర్ ఆర్యా అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి యోగ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు బొలిశెట్టి కమలాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా మాట్లాడుతూ యోగాను ప్రతినిత్యం సాధన చేసినట్లయితే ఎలాంటి అనారోగ్య బారిన పడకుండా ఉంటారని ఆయన ఉన్నారు ఈ వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న యోగ ఆసనాలను ప్రతినిత్యం ఇంటి వద్ద సాధన చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ రంగశాయిపేటలో గత 35 సంవత్సరాలుగా వేసవికాలంలో ఎలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా యోగాను పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో శిక్షణ పొందినవారు జాతీయస్థాయి యోగా క్రీడాకారులుగా ఎదిగారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ యోగ క్యాంపులో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు నేర్చుకోవడం వల్ల యోగ విన్యాసాలను అలవోకగా వేస్తున్నారని ఆయన అన్నారు. యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాకాల రవీందర్ మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో శారీరక వ్యాయామంతో పాటు యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత విద్యార్థులకు చేకూరిందని శిక్షణ శిబిరం ముగిసిన తర్వాత కూడా ప్రతిరోజు కొంత సమయం వెచ్చించి యోగ సాధన చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు మాట్లాడుతూ యోగ సాధన తో పాటు చదువుల్లో విద్యార్థులు రాణించాలని ఆయన అన్నారు. హన్మకొండ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు వేకువజామునే యోగ సాధనకు పంపించిన తల్లిదండ్రులకు ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ హాజరైన అతిథులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి కుమార్ స్వామి వ్యాయామ ఉపాధ్యాయులు పాషా వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి అడప. సాంబశివరావు యోగశిక్షకులు కోట.రజిత, ఆడప జ్యోతి, అడప.అభినవ నేతాజీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందు కోతలు... తర్వాత మార్గదర్శకాలా?

## టిపిటిఎఫ్ విమర్శ



**కేసముద్రం, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం ఉద్యోగ ఉపాధ్యాయుల నగదు రహిత ఆరోగ్య పథకం అమలుపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ, పూర్తిస్థాయి మార్గదర్శకాలు, విధి విధానాలు ప్రకటించకుండానే ఉపాధ్యాయులు, ఉద్యోగుల బేసిక్ జీతం నుంచి 1.5 శాతం కోత విధించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. సంఘాలతో చర్చించకుండా, అభిప్రాయాలు తీసుకోకుండా జీతాల్లో కోత విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. సోమవారం టిపిటిఎఫ్ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ తొందర పాటు వైఖరిని ఖండించారు. సర్వీస్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో కూడా తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేయడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గడువుల పేరుతో ఒత్తిడి తేవడం వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తల నుంచి ఇద్దరి నుంచి ప్రీమియం కోత విధించడం అన్యాయమని, సిపిఎస్ ఉద్యోగులకు ఈ ఆరోగ్య పథకంలో అవకాశం ఇవ్వకపోవడం తీరని అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఆసుపత్రులు ఉన్నాయి, ఏ వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుంది, చికిత్స ఖర్చుల పరిమితి ఎంత, నగదు రహిత విధానం ఎలా అమలవుతుంది వంటి కీలక అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేదని ఎద్దేవా చేశారు. డబ్బు వసూలు చేయడంపై చూపిన ఆసక్తి, పూర్తి సమాచారం అందించడంలో కనిపించడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి తగిన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహరాజు, సీనియర్ నాయకులు బందెల రాజు, జిల్లా కౌన్సిలర్ ముదుగిరి సదయ్య, ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, కార్యదర్శులు జి.మోహన్ కృష్ణ, వీసం నర్సయ్య, బి.చందర్, ఆడిట్ సెల్ కన్వీనర్ జి. శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడులకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

**కేసముద్రం, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, కేసముద్రం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆదర్శ, కెజిబివి పాఠశాలలు మొత్తం 59 పాఠశాలలకు 12410 పాఠ్య పుస్తకాలు, 25580 నోట్ పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు, ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ ఈరోజు నుంచి జరుగుతుందని తెలిపారు. జూన్ 12న బడులు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పుస్తకాలు అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తరగతులు ప్రారంభమైన మొదటి రోజు నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించి నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, ఐఇఆర్పి పత్తిపాక ఉపేందర్, సిఆర్పిలు చీర మురళి, ఇస్సంపల్లి ఉదయ్, మహ్మద్ సుల్తానా, నేరెళ్ల పద్మ, బండారు స్వాతి, నేలకొండ నాగవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రంలోని వరి ధాన్యాన్ని తక్షణమే తరలించాలి

**ప్రజాపాలనలో ఆర్డీవోకు సిపిఐ వినతి**



నర్సంపేట, జూన్ 1 (పీపుల్స్ డైరీ) : రాంపూర్ గ్రామంలోని ఐకెపి సెంటర్లో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని తక్షణమే తరలించాలని కోరుతూ సిపిఐ నాయకులు, రైతులు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. నర్సంపేటలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో ఆర్డీవో ని కలిసి ఈ మేరకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఇల్లందుల సాంబయ్య మాట్లాడుతూ... రాంపూర్ ఐకెపి సెంటర్లో ప్రస్తుతం సుమారు 2500 ధాన్యం బస్తాలు మిగిలిపోయి ఉన్నాయని తెలిపారు."ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదు. ఏ క్షణంలోనైనా ఈదురుగాలులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం నిర్దేశించిన మిల్లులకు ఈ ధాన్యాన్ని తక్షణమే తరలించి రైతులను ఆదుకోవాలి. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో ఐకెపి సెంటర్లోని ధాన్యాన్ని త్వరగతిన తరలించడానికి కావలసిన అన్ని రకాల చర్యలు తక్షణమే చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు ఆవాల సంపత్ రావు, మాధవరావు, మణమ్మ పాల్గొన్నారు.

## పెట్రో ధరలు తగ్గించాలని ఎంసిపిఐయు వినతి




**కేసముద్రం, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని కోరుతూ ఎంసిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేసముద్రం మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల వల్ల పేద ప్రజలపై తీవ్రమైన భారం పడిందని అన్నారు. దీంతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని చెప్పారు. ఒకవైపు నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగిపోతుండగా పాలకులు వాటిని పట్టించుకోకుండా ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు తీవ్రం కాకముందే పెంచిన ధరలను తగ్గించాలని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదుపు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు బి సూరయ్య, ఏఐసిటియు కార్మిక సంఘం నాయకులు సింగిరెడ్డి కర్ణాకర్, ముదురుకట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య**



**నల్లబెల్లి, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలని సిపిఐ నల్లబెల్లి మండల కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన నల్లబెల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ..2001 నుండి 2014 వరకు జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో సకలజనులు, యువత వేల సంఖ్యలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నారని, జైలుపాలై ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఉద్యమకారుల త్యాగాలపై అధికారంలోకి వచ్చిన గత బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం పదేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలోని చాప్టర్-4లో ఉద్యమకారులను గుర్తిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, తగిన గౌరవ భృతి అందిస్తామని చెప్పిన మాటను నమ్మి ఉద్యమకారులు కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా, ఉద్యమకారుల సంక్షేమంపై కేవలం వార్తలకే పరిమితమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తగిన కార్యాచరణ ప్రకటిస్తుందని ఉద్యమకారులంతా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ, జూన్ 1వ తేదీ (నేటి) వరకు కూడా అధికారులకు ఎలాంటి ఆదేశాలు అందకపోవడం విచారకరమన్నారు"ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా, తెలంగాణ ఉద్యమకారుల విషయంలో వేగవంతమైన, సముచితమైన నిర్ణయం తీసుకుని తక్షణమే హామీలను అమలు చేయాలని సాంబయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ మండల పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పరికి కోర్నేల్, మామిండ్ల పెద్ద ఐలయ్య, ఓదెల రవి తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**ఎండీఓ కార్యాలయం ఎదుట సీఐటీయు ధర్నా**




**కేసముద్రం, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 12790 గ్రామపంచాయతీల్లో సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడడంలో, పరిసరాల పరిశుభ్రతలో ముఖ్య పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా చాలీచాలని వేతనాలు ఇస్తూ పాలకవర్గాలు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 30 శాతం వేతన సవరణ అమలు చేయకుండా జీవో నెంబర్ 51 తెచ్చి అన్ని పనుల కార్మిక విధానం తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. పంచాయతీ సిబ్బందిని శాశ్వతం చేయాలని, వేతనాలు ఆకుపచ్చ మార్గం ద్వారా కార్మికుల ఖాతాలో జమ చేయాలని, రెండో వేతన సవరణలో గుర్తించి నెలకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు దాటిన, అనారోగ్యం పాలైన, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, అంతర్జాలంలో నమోదు కాని కార్మికుల పేర్లు తక్షణమే నమోదు చేయాలని కోరారు. జీవో నెంబర్ 51 సవరణ చేసి అన్ని పనుల కార్మిక విధానం రద్దు చేయాలని, కరోబార్ బిల్లు వసూలు చేసే వారికి ప్రత్యేక హోదా కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం, అందరికీ 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు అమలు చేయాలని, మరణించిన కార్మికుడి అంత్యక్రియలకు కనీసం 30 వేల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ నర్సింగ్, బాన్ అల్లెం సురేష్, బోయిన వెంకన్న, మాంకాల రాజశేఖర్, వాంకుడోత్ సూర్య, లాకావత్ సోముల, మాణిక్యం, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లు అందించి ఆదుకోవాలి : మల్లయ్య



**చిట్యాల, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఈనెల 2 నుంచి ఇవ్వనున్న చేయుత పింఛన్లు దరఖాస్తు చేసుకున్న వికలాంగులతో పాటు అర్హులందరికీ పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని వికలాంగుల సంఘం నాయకులు పుల్ల మల్లయ్య అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అర్హులకు పింఛన్లు రాక ఎనిమిది సంవత్సరాలుగా ఎదురు చూశారని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తినడానికి సరి అయిన తిండి గూడు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేడు అనగా జూన్ 2 నుండి ఇవ్వనున్న పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వికలాంగులు వృద్ధులు వితంతువులకు అందరికీ పింఛన్లు మంజూరు చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

**జిల్లా అధ్యక్షురాలు స్వాతి గౌడ్**

**చిట్యాల, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పాత జీవోలు 1,16,37,42, 91 లను పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని ఐసా విద్యార్థి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి గౌడ్ జిల్లా కార్యదర్శి బంధు సుజాత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని మరియు అనుమతులు ఉండి నిబంధనలకు విరుద్ధంగా ధనార్జనేధ్యేయంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఈఓ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కనీస మౌలిక వస్తువులు లేకుండా ప్లే గ్రౌండ్స్ లేకుండా ఇష్టానుసారంగా సొంత లాభాల కోసం పేద ప్రజలను మోసం చేస్తూ నియంత్రణ లేని ఫీజులను వసూలు చేస్తూ నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లాలో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ జీవో నెంబర్ 91, 2009కి విరుద్ధంగా జేఈఈ ఐఐటి ఒలంపియాడ్ కాన్సెప్ట్ అనే పదాలతో బోర్డ్స్ పెట్టి విద్యార్థులను ఆకర్షించే తమకు విద్యాశాఖ నిర్ణయించిన సిలబస్ కాకుండా ఈ పదాలతో మోసం చేస్తున్న స్కూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పాత జీవో లైన 1,16, 37, 42, 91 లను పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు స్కూల్ ల పైన తక్షణమే సమగ్ర విచారణ చేసి సూచించిన విషయాలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేటు స్కూల్స్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.



## నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**గోవిందరావుపేట, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** మండల మండల పరిధి రాఘవపట్నం గ్రామ పంచాయతీ పరిధి ఉప్పలగడ్డ రాఘవపట్నం గ్రామాల్లో మంగళవారం ఉదయం 11 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దన సరి సీతక్క హాజరవుతున్నట్లు సర్పంచ్ ఘోరం రామ్మోహన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులు వారి వారి ఇళ్లకు మామిడి తోరణాలు పూలతో అలంకరించుకోవాలని తెలియజేశారు, అంతేకాకుండా గృహప్రవేశానికి సంబంధించిన వస్తువులను లబ్ధిదారులు సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ పరిధి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ రామ్ మోహన్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ**




**గోవిందరావుపేట, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జరుగు ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణ పిలుపునిచ్చారు.

## కలెక్టర్‌ను కలిసిన జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ జోనా



**మట్టెవాడ, జూన్ 01 (పీపుల్స్ డైరీ):** ఇటీవల జరిగిన బదిలీల్లో హన్మకొండ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పని చేస్తూ జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన ఇసంపెల్లి జోనా సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి జోనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియచేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో పని చేయాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు మంజులకు ఆహ్వానం..



**మట్టెవాడ, జూన్ 01 (పీపుల్స్ డైరీ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో ఈనెల 6,7 తేదీలలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యం లో జరగబోయే 7వ ప్రపంచ తెలుగు మహాసభలకు హనుమకొండకు చెందిన ప్రముఖ చిత్రకారిణి, కవయిత్రి, విద్యావేత్త, సామాజికవేత్త డాక్టర్ మంజుల సాగంటికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆమె కుంచె నుండి జాలు వారిన చిత్రాలు ప్రదర్శనలో పాలు పంచుకోబోతున్నాయని అలాగే తనకు తెలుగు పట్ల ఉన్న అమితమైన అభిమానంతో రాసుకున్న తన కవితలు వినిపించనున్నారని ఈ అవకాశం రావడం తనకు సంతోషాన్ని కలిగించిందని ఆమె వెల్లడించారు. ఈసందర్భంగా నిర్వాహకులు కత్తిమండ ప్రతాప్, ఈశ్వరిలకు మంజుల కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయా నిర్మాణానికి మార్బుల్ బండలు అందజేత

**ఎంపీ ఈటలకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు**



**నల్లబెల్లి, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండలం బోలోనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈటల రాజేందర్ మేనకోడలు పోలుదసారి ఉర్మిళా బిక్షపతి విజ్ఞప్తి మేరకు ఆలయ నిర్మాణానికి అవసరమైన 1500 ఫిట్ల మార్బుల్ బండలను ఆయన సొంత ఖర్చులతో సమకూర్చారు. గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షులు భూమా నరేష్ చేతుల మీదుగా ఈ మార్బుల్ బండలను స్థానిక గౌడ కులస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి అడగగానే స్పందించి, పెద్ద మనసుతో మార్బుల్ బండలను విరాళంగా అందించిన ఎంపీ ఈటల రాజేందర్ కి, ఇందుకు చొరవ తీసుకున్న ఉర్మిళా బిక్షపతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు, గౌడ కులస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చాం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**మొగుళ్ళపల్లి, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సొంతింటి కల ఇందిరమ్మ పథకం ద్వారా నెరవేర్చడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని. నియోజకవర్గంకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్లు లేని నిరుపేదలు అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిగా ఇప్పటివరకు నియోజకవర్గంలో 12వందల ఇండ్లు నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకొని ప్రారంభించడం జరిగిందని. మిగిలిన 2వేల మూడు వందల ఇండ్లు నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయని నెల రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభించేలా అధికారులకు సూచించడం జరిగిందని. నిరుపేద వర్గాల వారు ఇళ్ళు మంజూరై ఎవరైతే ఇళ్ళు కట్టడానికి ఇబ్బంది పడుతున్నారో. వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జరిచేసి స్థానిక మహిళా సంఘాల ద్వారా ఋణం తీసుకుని నిర్మాణం పూర్తి చేసే అవకాశం కల్పించి. ఆ రుణాణ్ణి లబ్ధిదారులకు వచ్చే చివరి బిల్లు వరకు జమజేసే విదంగా వేసలుబాటు కల్పించడం జరిగిందని. ఇంకా నియోజకవర్గంలో పూరి గుడిసెల్లో ఉంటున్న అట్టడుగు అణగారిన వర్గాలకు చెందిన వారు 10, వేల మంది ఉన్నారని వారి వివరాలను సేకరించడం జరిగిందని వారికీ ఇందిరమ్మ ఇండ్లను రెండున్నర సంవత్సర కాలంలో తప్పకుండా ఇండ్లు కట్టించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 2.50లక్షలు ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించడం జరుగుతుంది. అందులో భూపాలపల్లి నియోజకవర్గంకు 2వేల ఇండ్లు రావడం జరుగుతుంది. అందులో పూరి గుడిసెల్లో ఉంటున్న 15వందల మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి మిగిలిన 500 ఇండ్లను గతంలో ఆర్థిక స్థోమత లేక మధ్యలో ఇండ్ల నిర్మాణం పనులను ఆపిన వారికి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడుతలో 35వందలు ఇండ్లు మంజూరు చేయగా రెండో విడుతలో మరో 2వేల ఇండ్లు మంజూరు చేయడం జరగుతుందని. రెండున్నర సంవత్సరాల కాలంలో 5వేల 5వందల ఇండ్లను ఇవ్వడం జరిగింది. గత పదేండ్లలో 18 వందల ఇండ్లను మాత్రమే ఇవ్వగా అవి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లడం జరిగింది వాటి నిర్మాణంకు 400కోట్ల నిధులు కావాలని ముఖ్యమంత్రిని అడగగా సానుకూలంగా స్పందించారు. ఆ నిధులతో నియోజకవర్గంలో మధ్యలోనే నిర్మాణం పనులు ఆగిన 1800 ఇండ్లను కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, తాసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో సురేందర్ గౌడ్, పి హెచ్ సి డాక్టర్ నవత, హౌసింగ్ డిఈ శ్రీకాంత్, హౌసింగ్ ఎ ఈ. చందన జిపి సెక్రటరీ దాస్యం నరేష్, ఎఎంసి వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. నడిగోటి రాము, జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు, క్యాతారాజు రమేష్, బండి సుదర్శన్,మండ రవీందర్,పోల్నేని లింగారావు, మోటే ధర్మారావు, ఎలేటి శివారెడ్డి, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, మంగళపెల్లి శ్రీనివాస్,అర్షం మహేష్, బండారి కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి

### ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



**చిట్యాల, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన బయగాని మమత రాజు ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం ఆర్థిక భద్రత మరియు గౌరవప్రదమైన జీవన విధానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే కనకయ్య



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) మే జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్టం ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని ఇల్లందు టౌన్, మండలం, టేకులపల్లి, గార్ల, బయ్యారం మండలాలలో ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తి అవ్వడంతో ఇందిరమ్మ గృహ లబ్ధిధారులతో కలిసి గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై, లబ్ధిధారులతో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య గృహ ప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు పురపాలకం చైర్మెన్, వైస్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, పెండేల రాజు, ఆత్మ కమిటి చైర్మెన్ బొడా మంగిలాల్, గార్ల బయ్యారం సొసైటి చైర్మెన్లు వడ్లముడి దుర్గా ప్రసాద్, మూల మధుకర్ రెడ్డి, మాజీ పురపాలకం చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,టేకులపల్లి మండలం, ఇల్లందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ సుందర్, బోళ్ళ సూర్యం, మాజీ మార్కెట్ చైర్మెన్ భుక్యా నాగేశ్వరరావు,సర్పంచులు బానోత్ పూర్ణ, సుభాష్ చంద్రబోస్, ఊకే సునిత, కొడెం రాఘవమ్మ,బానోత్ పార్వతి హతిరాం, గంగావత్ రాంసింగ్, భుక్యా రాంసింగ్, గుగులోత్ మణి, ఇల్లందు పురపాలకం కౌన్సలర్స్,నాయకులు ఈది గణేష్, రాసమళ్ళ నాగేశ్వరరావు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,తాటి భిక్షం,తాళ్ళపల్లి క్రిష్ణ, షంశద్ బేగం, కాలే ప్రసాద్ పోటు రవి, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి నీటి సౌకర్యం కల్పించాలని వినతి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీద్ లైన్, రామాల యం వెనుక లైన్ కు మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని సింగరేణి 24 ఏరియా సివిల్ సూపర్వైజర్ మహేష్ కు సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ వినతి పత్రం అందజేశారు. 22వ వార్డు మస్జిదు లైన్, రామాలయం వెనుక లైన్‌కు మంచినీరు రాక సుమారుగా ఐదు రోజులు కావస్తుందని తెలిపారు. వేసవికాలం కావడంతో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమంలో సిపిఐది కీలకపాత్ర : భాస్కర్



**కేసముద్రం, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సిపిఐ మండల నాయకుడు మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం లో ప్రకటన విడుదల చేస్తూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సిపిఐ నాయకత్వానా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడమే కాకుండా, 4,500 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. 2000 సంవత్సరం వరంగల్‌లో జరిగిన సిపిఐ బహిరంగ సభలో తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని సిపిఐ డిక్లరేషన్ చేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఢిల్లీ నుంచి గల్లి వరకు ఒకే మాట ఒకే బాటగా సిపిఐ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందు బాగానా నిలబడి అనేక ఉద్యమాలు, అనేక కేసులను ఎదుర్కొన్నదని అన్నారు. జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని సిపిఐ తీర్మానం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలైనా నేటికీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఎన్నికల హామీలో భాగమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి : సుధాకర్



**మణుగూరు, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలని అమరులైన టువంటి కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకోవాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి మాజీ తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ రెండవ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్టం ఆవిర్భవించి 13 సంవత్సరాలు కావస్తున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొని అనేక కేసులు నిర్బంధాలను ఎదుర్కొనే జైలుపాలు, అనేక అరెస్టులతో ఎంతోమంది ఉద్యమకారులు ఉద్యమాలు చేశారని, అనేకమంది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులై తమ ప్రాణాలు తీసుకుని,రాష్టం కోసం త్యాగం చేశారని,తెలంగాణ రాష్టం ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న నేటికి అమరులైన కుటుంబాలను గుర్తించటంలోగత ప్రభుత్వం 10 సంవత్సరాల విఫలమయ్యారనిలిదీనివలన నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఉద్యమంలో పాల్గొన్న అనేక వేల మంది నిరుద్యోగ యువత వయస్సు పెరిగి పోయి ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితికి చేరారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే తెలంగాణ అమరుల త్యాగాల పునాదులమీద ఏర్పడినది తెలంగాణ అని,ఉద్యమ కారులను,అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకుంటామని చెప్పి, ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని, నీరు, నిధులు, నియామకాల మీద అమలు జరిగేలా చేస్తామన్న మాటలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల ఆరోగ్యమే ప్రాధాన్యం

### కేటీపీపీలో వృత్తిపరమైన ఆరోగ్య పరీక్షల ప్రారంభం : చీఫ్ ఇంజనీర్ ప్రకాష్



**గణపురం, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే వృత్తిపరమైన ఆరోగ్య పరీక్షల (ఆక్యుపేషనల్ హెల్త్ చెక్-అప్) కార్యక్రమాన్ని సోమవారం ప్రాజెక్టు ఆసుపత్రిలో ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సంస్థ, ప్రతి ఏడాది నిపుణులైన వైద్య బృందాల ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు వారం రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందులో ఉద్యోగులకు రక్త, మూత్ర పరీక్షలు, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు (స్పైరోమెట్రీ/పీఎఫ్‌టీ), వినికిడి సామర్థ్య పరీక్షలు (ఆడియోమెట్రీ), కంటి చూపు పరీక్షలు, సీబీపీ, ఈఎస్ఆర్, జీఆర్‌బీఎస్, రక్తపోటు తదితర వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఉద్యోగుల పనితీరుపై వృత్తిపరమైన ప్రభావాలను గుర్తించి, అవసరమైన వైద్య సూచనలు అందించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే సంస్థ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అధికారు లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఉన్నతాధికారు లు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువు..

### ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విద్యాచందనకు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ వినతి



**మణుగూరు, జూన్ 1 (పీపుల్స్ డైరీ) :** పినపాక నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇసుక కొరతతో నిలిచిపోయాయని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందనకు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గోదావరి నది పరివాహక ప్రాంతంలో పుష్కలంగా ఇసుక లభిస్తున్నప్ప టికీ స్థానిక పేద లబ్ధిదారులకు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. మరోవైపు అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుండటంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాల కోసం అప్పులు చేసి పునాదులు వేసుకున్న అనేక నిరుపేద కుటుంబాలు ఇసుక దొరకక పనులు ముందుకు సాగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, ఇసుక కొరత కారణంగా ఆ లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు.

### జిల్లా యంత్రాంగానికి 5 కీలక విజ్ఞప్తులు

పాల్వంచ దుర్గ జిల్లా అధికారులను కోరుతూ పలు సూచనలు చేశారు. పినపాకలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం ప్రత్యేక ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలి. లబ్ధిదారులకు సబ్సిడీపై లేదా ఉచితంగా ఇసుక సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించి ఇసుక పంపిణీని పర్యవేక్షించాలి. నిలిచిపోయిన గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. పేదల సొంతింటి కల సాకారం కావాలంటే ఇసుక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని పాల్వంచ దుర్గ విజ్ఞప్తి చేశారు.

# విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

## హర్షిణిని అభినందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, జూన్ 1(పీపుల్స్ డైరీ) :** మండలంలోని పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు -- స్వప్న దంపతుల కుమార్తె కొమరం హర్షిణి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, గిరిజన సమాజానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విద్యార్థిని హర్షిణిని అభినందిస్తూ, విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా కష్టపడి చదివితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలరని అన్నారు. హర్షిణి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. అలాగే విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న సంక్షేమ, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హర్షిణి తల్లిదండ్రులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కుమార్తె సాధించిన విజయానికి ఆశీస్సులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ సర్పంచ్ తొలేం కల్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలేం కృష్ణ, మలకం విశ్వనాథం, జాతి ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com